



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 141 | ది. 5-8-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 141 | Date : 5-8-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |


## హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం

● అదనపు న్యాయమూర్తిగా ప్రమాణం చేయించిన ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్





**అమరావతి,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఆయనచే రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. అదనపు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగేలా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జారీ చేసిన ఆదేశాల మేరకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ సమక్షంలో ఆయన ఈ బాధ్యతలు చేపట్టారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన గౌరవ జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల కు శుభాకాంక్షలు తెలుపుతున్న సీనియర్ హైకోర్టు న్యాయవాది సి. శ్రీనివాస్ బాబా తదితరులు..

# సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ

● మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఆధారంగా కొత్త బార్ పాలసీ
● మద్యం పాలసీ అంటే ఆదాయం కాదు... ప్రజల ఆరోగ్యం ముఖ్యం
● ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉండే మద్యం అమ్మకాలతో నష్టం తగ్గించవచ్చు
● మద్యం కారణంగా పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాలి
● బార్లలో కూడా గీత వర్గాలకు 10 శాతం షాపులు: సిఎం చంద్రబాబు



**అమరావతి,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చు అని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. సోమవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో... అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు. పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.

# పోరాట యోధుడు గురూజీ..

## -శిబు సోరెన్ మృతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం



**హైదరాబాద్,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర సాధనలోనూ... గిరిజన సమస్యల పరిష్కారంలోనూ మడమ తిప్పని పోరాటం చేసిన యోధుడు గురూజీ శిబు సోరెన్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు.జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మృతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. వడ్డీ వ్యాపారుల ఆగడాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరులోనూ శిబు సోరెన్ తనదైన ముద్ర వేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు శిబుసోరెన్ ఎప్పుడూ మద్దతు తెలిపేవారని... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సైతం చివరి వరకు ఆయన మద్దతుదారుగా నిలిచిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆదివాసీ సమాజానికి గురూజీ చేసిన సేవలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని సీఎం తెలిపారు. ఎనిమిది సార్లు లోక్‌సభ ఎంపీగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యునిగా, జార్ఖండ్ ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు అందించారని సీఎం తెలిపారు. శిబు సోరెన్ కుమారుడు,జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సానుభూతి తెలియజేశారు.

# కాళేశ్వరం అవకతవకలకు కేసీఆరే ప్రత్యక్ష బాధ్యుడు

● తేల్చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్ ● కాళేశ్వరం అక్రమాలకు కేసీఆరే ప్రత్యక్ష బాధ్యుడని నిర్ధారణ ● ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన జస్టిస్ ఘోష్ కమిషన్ ● మాజీ మంత్రులు, ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్ల ప్రమేయంపై స్పష్టత ● ఎల్ & టీ సహా కాంట్రాక్టు సంస్థలకూ బాధ్యతల ఖరారు ● నివేదిక సారాంశంపై తెలంగాణ కేబినెట్‌లో చర్చకు రంగం సిద్ధం



**హైదరాబాద్,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** తెలంగాణలో సంచలనం సృష్టించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో జరిగిన భారీ అవకతవకలకు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యక్షంగా, పరోక్షంగా పూర్తి బాధ్యత వహించాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో తేల్చిచెప్పింది. ప్రాజెక్టు ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ మొదలుకొని ధరల సర్దుబాట్లు, కాంట్రాక్టు సవరణలు, ఆర్థిక హామీల వరకు అన్నింటిలోనూ కేసీఆర్ పాత్ర ఉందని కమిషన్ నిర్ధారించింది. ఈ మేరకు అధికారులు అధ్యయనం చేసి సిద్ధం చేసిన నివేదిక సారాంశంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో నాణ్యతా లోపాలు, డిజైన్ల రూపకల్పన, నిర్వహణలో వైఫల్యాలు అంటూ వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపిన జస్టిస్ ఘోష్ కమిషన్, తన తుది నివేదికను జులై 31న ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను క్షుణ్ణంగా అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఆగస్టు 1న ఓ ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ రూపొందించిన సారాంశాన్ని సోమవారం జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. ఈ నివేదికలో కేవలం కేసీఆర్‌నే కాకుండా, పలువురు రాజకీయ, అధికార ప్రముఖులను కూడా బాధ్యులుగా పేర్కొన్నారు. నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ఆర్థిక బాధ్యతల నుంచి తప్పుకున్నారని, మొత్తం వ్యవహారాన్ని కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్)పై నెట్టేశారని కమిషన్ అభిప్రాయపడింది. అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి జవాబుదారీతనం లేకుండా అడ్డగోలు ఆదేశాలు జారీ చేస్తూ పరిపాలనా ప్రక్రియను నిర్వీర్యం చేశారని తెలిపింది. అదేవిధంగా, నాటి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి, ఐఏఎస్ అధికారి ఎస్.కె. జోషి.. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణాన్ని అడ్డుకోగల కీలకమైన నిపుణుల కమిటీ నివేదికను తొక్కిపెట్టారని కమిషన్ గుర్తించింది. సీఎం కార్యాలయంలో అదనపు కార్యదర్శిగా పనిచేసిన ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ కీలక దస్త్రాలను కేబినెట్ ముందు ఉంచకుండా నిబంధనలు ఉల్లంఘించారని నివేదికలో ఉంది.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

● రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం "సూపర్ సిక్స్" హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈ నెల 15 న తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ పథకం అమల్లో ఎటువంటి లోటుపాట్లు, విమర్శలకు అవకాశం లేకుండా రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు.


In the Court of the
II Addl. Civil Judge
(Senior Division)
At Vijayawada
O.S. No. 32/2025

Between :-
1). Nunna Suseela
2). Korrai Sujatha
... Plaintiffs
And
Jujjavarapu Venkateswara Rao And Others ... Defendants
D-2 : Jujjavarapu Hari Naga Srinivasa Rao, S/o. Venkateswara Rao, R/o. Block No. 4, Quarter No. 4, Chaitanya Nagar, K.Samudram Village, Warangal Dt.,
D-5 : Jujjavarapu Dharma Teja Sai, S/o. Hari Naga Srinivasa Rao, R/o. D.No. 3-4-3, Rajaka Peta, Etukuri Vari Veedhi, Tenali Town & Mandal, Guntur Dt., Being Minor, Rep. by its Father/Natural Guardian, i.e. 2nd Defendant Jujjavarapu Hari Naga Srinivasa Rao.

పై నెంబరు దావాను, వాదులు, ప్రతివాదులపై Partition కోరుచూ దాఖలు చేసుకొని యున్నారు. సదరు దావాలో 2, 5 ప్రతివాదులకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనని కారణంగా కోర్టు వారు ఈ పబ్లికేషన్‌ను ఆర్డర్ చేయుచూ ది. 2-9-2025వ తేదిన ఉదయం గం. 10-30 లకు 2, 5 ప్రతివాదులు స్వయంగా గాని, అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెల్పుకొనవలెను.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Allu Krishna Kishore
Advocate for Plaintiffs
Suryaraopet, Vijayawada-2
Cell No. 9440174040.
4-8-2025



**సర్టిఫికెట్లు పోయినవి**

అందుగుల శేషగిరిరావు, S/o వెంకటరత్నం, రాచపట్నం గ్రామం. కైకలూరు మండలం అనే నేను రాచపట్నం గ్రామం నుండి కైకలూరు వస్తుండగా మార్గమధ్యంలో నా సర్టిఫికెట్లు పోయినవి. అందులో నా 1980-81 టెన్త్ క్లాస్ (ఎస్.ఎస్.సి.) మార్కులు లిస్ట్, టెన్త్ క్లాస్ టి.సి. సర్టిఫికెట్లు ఉన్నవి. నా సర్టిఫికెట్లు దొరికిన వారు పై నా అడ్రస్ లో గాని లేదా దయచేసి ఈ నెంబర్ కు గానీ ఫోన్ చేయగలరు.

ఫోన్ నెంబర్ : 8985183759


# అంబేద్కరా!! మీరే దిక్కు!!!

## ప్రెస్ క్లబ్ ను అందరిదిగా మార్చండి ..

● నగరంలోని జర్నలిస్టులకు మేలు చేయండి.. ● బెజవాడ ప్రెస్ క్లబ్ కోసం దద్దరిల్లిన విజయవాడ..
● రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్కు వినతిపత్రం అందించిన జేఏసీ నేతలు..
● ఇప్పటికైనా మారకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం.. జేఏసీ నేతల హెచ్చరిక






**విజయవాడ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** ఏపీయుడబ్ల్యుజే కబంద హస్తాల్లో ఉన్న ప్రెస్ క్లబ్ ను అందరి ప్రెస్ క్లబ్ గా మార్చాలని క్షేత్ర స్థాయిలో జర్నలిస్టులుగా పనిచేస్తున్న పాత్రికేయుల మొరని ఆలకించమని జర్నలిస్టులకు భారత రాజ్యాంగ నిర్మాత, దేశానికి దశదిశ నిర్దేశించిన మహనీయుడు డా. బిఆర్ అంబేద్కర్కు జర్నలిస్టు మిత్రులు మొరపెట్టుకున్నారు. విజయవాడ నడిబొడ్డున ఉన్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి విజయవాడలోని జర్నలిస్టులు విజ్ఞాపన పత్రాన్ని అందించారు. సోమవారం ప్రెస్ క్లబ్ సాదన జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సేవ్ ప్రెస్ క్లబ్ నినాదంతో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన జేఏసీ నేతలు ఆ ప్రాంగణంలో నిరసన కార్యక్రమం చేపట్టి ప్రెస్సు అందరిదిగా మార్చండి... యూనియన్ కబంద హస్తాల్లో ఉన్న (ప్రెసబ్బు కాపాడండి అంటూ నినాదాలతో హోరెత్తించారు. కొద్దిసేపు నినదించిన జర్నలిస్టులు అనంతరం మీడియాతో మాట్లాడారు. స్వార్థప్రయోజ నాల కోసం ఓ యూనియన్ ప్రెస్సు కబ్జా చేసిందని వచ్చే ఆదాయాల దగ్గర నుంచి అన్ని వారే వినియోగించుకుంటున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యానికే తలమానికంగా ఉండి. ప్రజల కొరకు పనిచేయాల్సిన జర్నలిస్టు యూనియన్ నాయకులు కొందరు ప్రెస్ క్లబ్బు యూనియన్ కార్యాకలాపాలుగా వాడుకుంటూ మిగతా వారిని వేధించడం ఎంతవరకు సమంజసం అన్నారు. నీతులు చెప్పటం కాదు... తోటి జర్నలిస్టులకు మేలు చేయలేని మీరు సమాజాన్ని ఏం ఉద్ధరిస్తారని ప్రశ్నించారు. కోట్ల రూపాయలను ప్రభుత్వానికి ఎతవేసి జర్నలిస్టు లందరి పేరుతో యూనియన్ కార్యాలయంగా వాడుకోవడం, వచ్చిన ఆదాయాన్ని ఏం చేశారో బహిరంగంగా చర్చకు రావాలని పిలుపునిచ్చారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే విజయవాడ లోని అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు సభ్యత్వం ఇచ్చి పారదర్శకంగా ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. మీ స్వార్థాల కోసం జర్నలిజ విలువలను దిగజార్చుతున్నారని ఆరోపించారు. ప్రజా ప్రతినిధుల్లో, అధికారుల్లో, రాజకీయ నాయకుల్లో అర్నలిస్టులంటే చులకన భావంతో ఉన్నారని కేవలం ఇది మీ యూనియన్ చేసిన తప్పిదాలే అన్నారు. ఇప్పటికైనా మంకుపట్టు వీడి అందరి ప్రెస్ క్లబ్ మార్చుకుంటే రాబోయే రోజుల్లో ఉద్యం తీవ్రతరం చేస్తామని అప్పుడు ఎవరు వచ్చినా వెనుకాడబోమని అన్నారు. అవసరం అయితే ఈ పోరాటంలో ఎటువంటి త్యాగాలకైనా సిద్ధమేనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.జే.ఎఫ్. ఏపిఎంపిఎ, ఎపిఎస్ఎస్, ఏపీజేయూ, నారా, ఐఎఫ్ డబ్ల్యుజే, డిజేయూ, డిజెఎస్ఎస్, టిపిపీ జేఏ, తదితర జేఏసీ నాయకులు, విజయవాడలోని జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## 111 మంది మానసిక వికలాంగులకు పింఛన్లు అందజేత

● ముఖ్యమంత్రికి,కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పింఛన్దారులు

### "వార్తప్రభ" కథనం ఎఫెక్ట్




**నందిగామ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లు పంపిణీలో "మానసిక వికలాంగుల" పింఛన్లను నిలుపుదల చేసిన విషయం పాఠకులకు తెలిసినదే. తమ పింఛన్లు నిలుపుదల చేయటంతో ఆందోళనకు చెందిన మానసిక వికలాంగుల పరిస్థితిని "వార్తాప్రభ" ప్రతినిధి శుక్రవారం ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగినది. వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ లోవరాజు పట్టణంలోని 111 మంది మానసిక వికలాంగులకు సోమవారం పింఛన్లు అందజేశారు. గత నాలుగు రోజులుగా ఆందోళన ఉన్న మానసిక వికలాంగులు తమ పింఛన్లు తిరిగి అందడంతో సంతోషం వెలిబుచ్చుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ పరిధిలోని రెండవ సచివాలయం పరిధిలో మూడవ వార్డు ఇన్చార్జ్ షేక్ ఇమామ్ జానీ, వార్డు ప్రెసిడెంట్ షేక్ హనీఫ్ మానసిక వికలాంగులకు పింఛన్లు అందజేశారు.



## ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా సానా సతీష్ బాబు నామినేషన్ దాఖలు



**కాకినాడ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** ఈ నెల 16వ తేదీన జరగనున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ 2025-2028 ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా రాజ్యసభ సభ్యులు,సానా సతీష్ బాబుగారు ఆదివారం మంగళగిరిలోని క్రికెట్ స్టేడియంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి చాంబర్లో తన నామినేషనన్ను దాఖలు చేసారు. తన అభిమానులు, స్నేహితులతో కలిసి సానా సతీష్ బాబు తరలి వెళ్ళి నామినేషన్ పత్రలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ కు సమర్పించారు.

## అట్టహాసంగా రెడ్డిపల్లి నారాయణ ప్రమాణస్వీకారం



**కాకినాడ రూరల్,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం పెనుగుదురు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన అధ్యక్షులు రెడ్డిపల్లి నారాయణ ప్రమాణ స్వీకార మహొత్సవంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా మాజీ జెడ్పీటీసీ సభ్యులు నూరుకుర్తి వెంకటేశ్వరరావు,బీజేపీ నాయకులు రంభాల వెంకటేశ్వరరావు తదితర పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

## మల్లంపూడి అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవం



**కృత్తివెన్ను,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మల్లంపూడి 2 అంగన్వాడి సెంటర్ నందు సోమవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సిడిపిఓ సముద్రవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలు వారం రోజులపాటు ఆగస్టు 1 నుండి7 వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆమె అన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవ పదార్థాలు తాగించడం మంచిది కాదని అన్నారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లి యొక్క ముర్రుపాలు అమృతం లాంటివని, వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శరీరానికి మెదడు కూడా పోషనను ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రేవు నాగలక్ష్మి, ఏఎన్ఎం సంతోషమ్మ, పంచాయతీ సెక్రటరీ జోష్న, ఆశా వర్కర్ రాణి, ఎం ఎల్ హెచ్ ఓ షఫీ, అంగన్వాడీ టీచర్స్ కె. శ్రీదేవి, ఏ. నాగదుర్గ, జె. ఉషారాణి, ఎం. కృష్ణకుమారి గర్భిణీ స్త్రీలు,బాలింతలు బాలామృతం తీసుకునే పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఆకతాయి యువకులకు చెక్ పెట్టేందుకు హనుమాన్ జంక్షన్ ఎస్సై సురేష్ బస్టాండ్ లో తనిఖీలు





**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ బస్టాండ్ లో ఆకతాయి యువకులకు చెక్ పెడుతున్న హనుమాన్ జంక్షన్ ఎస్సై సురేష్. సోమవారం తమ సిబ్బందితో హనుమాన్ జంక్షన్ బస్టాండ్ లో తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్ లో ఎటువంటి పని లేకపోయినా, ఎక్కడికి ప్రయాణం చేయకపోయినా కొంతమంది యువకులు అక్కడ ఉండటంతో వారిని హెచ్చరించారు. అదేవిధంగా వాహనాలు తనిఖీలు నిర్వహించి వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి జరిమానాలు విధించారు. అనంతరం దొంగతనాలకు పాల్పడుతున్న కొంతమంది ఫొటోలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని హనుమాన్ జంక్షన్ లో ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ ఆకతాయి యువకులకు బస్టాండ్ లో సంచరించిన యెడల వారి పైన కేసులు నమోదు చేస్తామని వారి భవిష్యత్తు పాడు చేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రయాణికులు కూడా దొంగతనాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని మీ వస్తువుల్ని మీరు కాపాడుకునేందుకు మీరు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# 11 ఏళ్ళ సమిష్టి కృషికి ప్రతిఫలం

● మన నాగేంద్ర స్వామి వారి ఆలయం ● సూపర్ బజార్ శ్రీను





**విస్సన్నపేట,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో 2014 సంవత్సరంలో ద్వారకా నగర్ నందు కనకదుర్గమ్మ దేవాలయం పక్కన అందరి సహాయ సహకారాలతో నాగేంద్ర స్వామి వారి ఆలయం నిర్మించాలని సంకల్పించినట్లు నెక్కలపు శ్రీనివాసరావు మీడియా సమావేశంలో తెలియజేశారు. శ్రీ శ్రీ శ్రీ గణపతి స్వామి, కుమారస్వామి నాగేంద్ర స్వామి అంకమ్మ తల్లి వారి విగ్రహాలను ఏర్పాటు చేస్తూ వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో మంగళ వాయిద్యాలతో వేలాది మంది భక్తుల సమక్షంలో మరపురాని మరువలేని మహొన్నతమైన విధంగా విగ్రహాల ప్రతిష్ట ఉత్సవ మహొత్సవ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావును సూపర్ బజార్ సీను సుగంధాది పరిమళాలు వెదజల్లే పుల్లదండలతో పట్టు శాలువాలతో సన్మానించగా శాసనసభ్యులు తిరిగి శ్రీను ను అదే రీతిన సన్మానించడం జరిగింది. మహా సంకల్పంతో దేవాలయ నిర్మాణానికి ముందడుగు వేసి జంట నాగుల నాగేంద్ర స్వామి వారి దేవాలయాన్ని భక్తులకు అందించినందుకు సూపర్ బజార్ శ్రీనివాసరావును ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే దేవాలయంలో ప్రత్యేక పూజలు వేద పండితుల ఆశీస్సులు అందుకున్నారు . ఈ కార్యక్రమంలో వల్లభనేని వెంకటేశ్వరరావు రాణి దంపతులు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, వైసీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు, లలితా సూపర్ బజార్ రామకృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ నాంచారయ్య, సానం సత్యావతి నాగేంద్రం దంపతులు పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట ఇక చేయలేమనే ఆలోచనలో ఉన్న నన్ను ప్రోత్సహిస్తూ విరాళాలు ఇచ్చి విగ్రహ ప్రతిష్ట వేలాది మందికి అన్నసమారాధన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు కనకదుర్గమ్మ అమ్మవారి దీవెనలతో పాటు తనను ముందుకు నడిపించిన వారందరికీ సూపర్ బజార్ శ్రీను కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అండగా ఉంటా

-ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్




**విజయవాడ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి. శ్రీను అధ్యక్షతన జరిగిన డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర కార్యవర్గ సమావేశం కి ముఖ్య అతిథి గా కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల మనో భావాలకు ప్రాధాన్యత ప్రాధాన్యత ఇచ్చి యస్.జి.టి ల మాన్యువల్ కౌన్సిలింగ్ కు విద్యా శాఖ మంత్రి ని ఒప్పించగలిగాం అని ఆయన అన్నారు. ఉపాధ్యాయుల ఆందోళనని అశాంతి ని ప్రభుత్వం ముందుకు తప్పనిసరిగా తీసుకెళ్తాను అని ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తెలియచేశారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ డి. శ్రీను మాట్లాడుతూ బదిలీ అయిన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు ఇప్పించే విధంగా కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వం మెమో 57 ను అమలు పరచాలని ప్లస్ టూ తరగతులు కొనసాగించాలని యం టి ఎస్ ఉపాధ్యాయుల కు జీతాలు చెల్లించాలని ఎం.ఈ.ఓ- 1 పోస్టులు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలని 12వ పిఆర్సి ప్రకటించాలని పెండింగ్ బకాయి లు విడుదలకు కృషి చేయాలని అలపాటిరాజేంద్ర ప్రసాద్ ని కోరుతూ వినతి పత్రం అందచేశారు. దీనిపై ఆలపాటి త్వరలో ముఖ్య మంత్రి కలిసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినందుకు ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు పెరుమాళ్ళ,నున్న రాంబాబు, పి నాగరాజు, కోట సుందర రావు, ఎ. శ్రీనివాస్, ఈ.వెంకట్ రెడ్డి, అక్బర్ పాషా, జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,వివిధ మండలాల బాధ్యులు ప్రతినిధులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యూట్ బ్యాగ్ తయారీ మరియు ప్రింటింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**నందిగామ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** శ్రీ సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సేవా కార్యక్రమాలు చిరస్మరణీయంగా నిలుస్తున్నాయని ప్రభుత్వ విప్ శాసనసభ్యులను తంగిరాల సౌమ్య కొనియాడారు. సోమవారం సమాజానికి ఉపయుక్త్యూట్ బ్యాగ్ తయారీ మరియు ప్రింటింగ్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ను సత్య సాయి సేవా సమితి కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ఇలాంటి శిక్షణా కేంద్రాలు యువతకు ఆత్మనిర్భరత సాధించడానికి దోహదపడతాయి. పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఉండే జ్యూట్ బ్యాగుల తయారీ ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, సేవా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉచిత శిక్షణ ద్వారా మహిళలు మరియు యువతకు నూతన అవకాశాలు లభించనున్నాయి. ఇది స్థానిక సమాజ అభివృద్ధికి తోడ్పడే అనుబంధ చర్యగా భావించబడుతుంది. సత్యసాయి సేవా సమితి ఎల్లప్పుడూ నిస్వార్థ సేవకు మారుపేరు. ఈ శిక్షణ కేంద్రం ప్రారంభం ద్వారా వారి సేవా యాత్రకు మరో గొప్ప మెట్టు చేర్చారు. పేదరిక నిర్మూలన (పూర్ టు రిచ్) రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా పి 4 విధానానికి శ్రీకారం చుట్టారు. దానిని శ్రీ సత్యసాయి సేవా సమితి వారు సృజనాత్మక సద్గుణంతో ఇద్దరు పేద విద్యార్థులను మార్గదర్శకులుగా దత్తత తీసుకోవడం జరిగినది. ఈ విధానాన్ని ప్రోత్సహిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరికి ప్రేరణత్మకంగా నిలిచిన సత్యసాయి సేవా కమిటీ సభ్యులను పేరుపేరునా తంగిరాల సౌమ్య అభినందించారు. త్వరలో నూతనముగా పెళ్లి చేసుకోనున్న పేద నూతన వధూవరులు సతీష్, ఆకాంక్ష సత్యసాయి సేవా సమితి వారి ద్వారా 40,000 రూపాయల ఆర్థిక సహాయము గృహొపకరణ సామగ్రిని కమిటీ సభ్యులు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారి చేతులమీదుగా వారికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి,మహిళలు సత్యసాయి సేవా సమితి కమిటీ సభ్యులు మరియు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి "ముర్రు పాలు" పిల్లలకు వ్యాదులు రాకుండా కాపాడుతుంది



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 4 (వార్తాప్రభ) :** చిల్లకల్లు ప్రాజెక్టు, ఐసిడిఎస్ సిడిపిఓ సరళ ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు గ్రామంలో 12 వ అంగన్వాడి కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లిపాలు పట్టించాలని వాటిని ముర్రుపాలు అంటారు. ముర్రుపాలలో కొలెస్ట్రామ్ అనే పదార్థం ఉంటుంది పిల్లలకు వ్యాధులు రాకుండా కాపాడుతుంది .బిడ్డకు ఆరు నెలలు నిండే అంతవరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి ఎటువంటి ఇతర పదార్థాలు ఇవ్వకూడదు అన్ని ఆరు నెలలు నిండిన తర్వాత తల్లి పాలతో పాటు అనుబంధ పౌష్టికాహారాన్ని అందించాలి. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. కాన్పుకి, కాన్పుకి మధ్య వెడం పెరుగుతుంది. తల్లి బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారు కాబట్టి అందరూ తల్లిపాలు తప్పకుండా ఇవ్వాలని తల్లులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు లబ్ధిదారులు పాల్గొన్నారు..

## జాతీయ క్రీడ హాకీ అభివృద్ధికి కృషి చేయాలి



**పెడన,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** జిల్లాలో హాకీ క్రీడాభివృద్ధికి పురోగమిస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఆర్ ఆర్ హాకీ క్లబ్ గూడూరు జనరల్ బాడీ సమావేశం గూడూరు జిల్లా పరిషత్ పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశం ఆర్ ఆర్ హాకీ క్లబ్ గూడూరు ఆధ్వర్యంలో జిల్లా హాకీ సంఘం అధ్యక్షుడు సాయి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా హాకీ అధ్యక్షుడు సన్నిధి నాగ సాయి శ్రీనివాస్ ను జిల్లా సెక్రటరీ శ్రవణం హరికృష్ణ సుఘనంగా సత్కరించగా హాకీ అభివృద్ధికి అంకితంగా సేవలందిస్తున్న ఆర్ ఆర్ హాకీ క్లబ్ అధ్యక్షులు మోటేపల్లి రత్న రావు వైస్ ప్రెసిడెంట్ సలీం, జనరల్ సెక్రటరీ పెనుగొండ శ్రీనివాసరావు, కోశాధికారి నిమ్మగడ్డ దుర్గాప్రసాద్ లను కూడా ఆయన చేతుల మీదుగా సన్మానించారు. కార్యక్రమంలో హాజరైన సభ్యులను ఉద్దేశించి, జాతీయ క్రీడ అయిన హాకీని గ్రామీణ స్థాయిలో మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, అందుకు కలిసికట్టుగా కృషి చేయాలని సాయి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కృష్ణా హాకీ క్లబ్ సాధించిన విజయాలు, ప్రస్తుత సాంకేతికాభివృద్ధి దశలను కూడా అధ్యక్షుడు వివరించారు. హాకీ క్రీడాపట్ల యువతలో ఆసక్తి పెంచేందుకు నియోజకవర్గస్థాయిలో మరిన్ని పోటీలు నిర్వహించాలన్న అభిప్రాయాన్ని కూడా సమావేశంలో వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి విఠల్ సభ్యులు ఆత్మూరి వెంకట సుబ్బారావు, గంగాధర్ రావు ఏఎస్ఐ రిటైర్డ్, అల్లం శెట్టి బ్రహ్మం పోతన సుధాకర్ గూడూరు హై స్కూల్ పిడి అరుణ, పిఈటి రాజేష్ మరియు జిల్లా హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాలబార్ గోల్డ్ లో శ్రావణ మాస కొనుగోళ్లపై ప్రత్యేక ఆఫర్లు




**కాకినాడ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** మహిళలు ఎంతగానో ఎదురుచూస్తున్న శ్రావణ మాసం సందర్భంగా మలబార్ గోల్డ్ షోరూం పరిమిత కాల ఆఫర్లతో వరలక్ష్మీ వ్రతం వేడుకల సందర్భంగా వివిధ రకాల ఆభరణాలపై ప్రత్యేక ఆఫర్లు ప్రకటించింది. మలబార్ గోల్డ్ డైమండ్స్, ఎంతో పుణ్యప్రదమైన వరలక్ష్మీ వ్రతం సందర్భంగా,భక్తి శ్రద్ధలతో శాశ్వత సౌందర్యంతో ఈ వేడుకలు జరుపుకోవడానికి వినియోగదారులను ఆహ్వానిస్తుంది. ఇందులో భాగంగా అన్ని బంగారం, అన్కట్ వజ్రాలు, రత్నాభరణాల తరుగు ఛార్జీలపై 30% ఫ్లాట్ తగ్గింపును వినియోగదారులు పొందవచ్చునని షోరూమ్ నిర్వాహకులు తెలిపారు. అదనంగా, వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపును అందిస్తోందన్నారు. ఈ నెల 8వ తేదీ వరకు ఈ ఆఫర్లు అందుబాటులో ఉంటాయన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు అద్భుతమైన అవకాశం

- తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**విస్సన్నపేట,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** కన్న కలలను సహకారం చేసుకునే నిరుద్యోగ యువత 22వ తేదీన తిరువూరు వాహిని కళాశాల నందు నిర్వహించే ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు విసన్నపేట లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. అమర్ రాజా కంపెనీ నందు 600 ఉద్యోగాలు పొందేందుకు నిరుద్యోగ యువత హాజరు కావాలన్నారు. టెన్త్ పాస్ అండ్ ఫెయిల్, ఇంటర్, ఐటిఐ ఏదైనా డిగ్రీ చేసిన వారు కూడా అర్హులని అన్నారు. సెలెక్ట్ అయిన వారికి శిక్షణ కల్పించి 12 వేల రూపాయలు అందిస్తూ వారి నైపుణ్యాన్ని బట్టి 22 వేల రూపాయల జీతంతో ఉపాధి కల్పన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట మండల కూటమి సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ 6 పథకాలు ఏమి నెరవేర్చలేదు

● వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు జాకీర్ భాయ్



**తిరువూరు,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** తిరువూరులో గంజాయి పేకాట మట్టి మాఫియా ఇసుక మాఫియా ఇవే అభివృద్ధిచెందింది కూటమి పాలనలో సూపర్ సిక్స్ తో పాటు 143 హామీలు ఇచ్చి నేటికీ 14 నెలలు కాలం గడుస్తున్నా పూర్తవని సంక్షేమ పథకాలుచంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ఇప్పటివరకు ఒక లక్ష 86 వేల కోట్ల రూపాయలు అప్పుగా తెచ్చారు ఏ ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో ఇచ్చిన దాఖలాలు లేవు. అభివృద్ధి మాట దేవుడెరుగు.అభివృద్ధి చెందిందల్లా గంజాయి విపరీతంగా పెరగటం, పేకాట శిబిరాలు పెచ్చుమీరటం, వీధికి నాలుగు ఐదు బెల్ట్ షాపులు, మట్టి మాఫియా ఇసుక మాఫియా ఇవే అభివృద్ధి చెందిందిఒక రాజకీయ ప్రజా ప్రతినిధి అనుచరులు బహిరంగంగా నడుపుతున్న పట్టించుకోని సంబంధిత వ్యవస్థలుఅధికార పార్టీ ఎమ్మెల్యే నే బహిరంగంగా సాక్షాలతో సహా చూపించిన చలనం లేని చట్టంగత నెల 23 వ తేదీన మీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ గారు తిరువూరు పోలీస్ స్టేషన్ లో సుగ్గల శ్రీకాంత్ అనే వ్యక్తి గంజాయి బ్యాచ్ కు ముఖ్యనాయకుడు ఇంకా అతని అనుచరులు గంజాయి అమ్ముతున్నారు అని స్వయంగా ఒక ఎమ్మెల్యే మీడియా వేదికగా స్టేషన్ లో సీఐ గారికి చెప్పినా.నో కేసు నో అరెస్టురువాత ఇదే పెద్దమనుషులు తిరువూరు మండలం పెద్దవరం గ్రామంలో ఇసుక మాఫియా నడుపుతున్నట్లు పక్కా ఆధారాలతో మీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ గారు పోలీసులకు చూపిన నో పోలీస్.. నో కేస్. కేవలం ఎంపీ చిన్ని గారి మనుషులు అని మాత్రమే వదిలేస్తున్నారా.. అదే వైసీపీ నాయకులు కానీ, వైసీపీ సోషల్ మీడియా వారు కానీ చిన్న పోస్ట్ ప్రభుత్వం ను ప్రశ్నిస్తే పదుల సంఖ్య లో పోలీసులు వచ్చిఅరెస్ట్ లు చేస్తారు.గంజాయి, పేకాట, మట్టి మాఫియా, ఇసుక మాఫియా ఇవి నేరం కాదు. ప్రభుత్వం ను సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అది నేరం.. దానికి కేసులు, రోజుల తరబడి స్టేషన్ లో ఉంచాటాలు. ఇదేనా మంచి ప్రభుత్వం.ఒక అధికార ఎమ్మెల్యే మాట నే స్థానిక ఎస్ఐ పక్కన పెట్టాడు అంటే ఎంపీ వర్గం వారిని ఆ ఎస్ఐ ఏ స్థాయిలోకాపాడుతున్నాడో అర్థం అవుతుంది.ఇది తప్ప అభివృద్ధి చెందింది ఏమిటో మీరే చెప్పండి. మీకు దమ్ముంటే .. మీరు ఇస్తామని చెప్పిన హామీల గురించి మాట్లాడండి.ఈనాటికి ఆడబిడ్డ నిధి నెలకు 1500 ఇవ్వలేదు..ఏమైందిఉచిత గ్యాస్ అర్హులైన అందరికీ ఎందుకు ఇవ్వటం లేదు నిరుద్యోగ భృతి నెలకు 3000.. 14 నెలలకు ఒక్కో నిరుద్యోగికి 42,000 బాకీ పడి ఉంది కూటమి ప్రభుత్వం.. ఎప్పుడు ఇస్తారు నిరుద్యోగులకు. ఉచిత బస్సు ఏమైంది. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామన్నారు ఏమైంది.. ఎప్పుడు ఇస్తున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో ఇంకా చెల్లించలేదు.. ఎప్పుడు చెల్లిస్తారు.20 లక్షల ఉద్యోగాలు కల్పన అన్నారు.. ఎప్పుడు ఇస్తారు. ఇంటికో పరిశ్రమ ఇంటికో పారిశ్రామికవేత్త అన్నారు ఏమిటి మీరు ఇచ్చే పరిశ్రమ దాని ద్వారా తయారయ్యే పారిశ్రామికవేత్తలు ఎవరుకార్పొరేషన్ లోన్లు ఏమైనాయి. కాలనీ ఇల్లు ఏమైనాయి. పేదలకు ఇళ్ల స్థలాలు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు నివాస స్థలాలు ఇస్తామన్నారు..ఎప్పుడు ఇస్తారు.రైతు భరోసా ఏమైంది. కేంద్ర ప్రభుత్వం తో సంబంధం లేకుండా ప్రతి రైతుకు 20,000 ఇస్తామని చెప్పారు గత ఏడాది ఇవ్వలేదు ఈ ఏడాది ఇవ్వలేదు ఒక్కో రైతుకు ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం 40 వేల రూపాయలు బాకీ పడి ఉంది ఎప్పుడు ఇస్తున్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఎందుకు కల్పించలేకపోతున్నారు. రైతుకు పంట నష్ట భీమా ఏది. షాదీ తోఫా,పెళ్ళికానుక ఏమైంది. గత ఏడాది తల్లికి వందనం డబ్బులు ఎవరి జబుల్లోకి వెళ్లాయిపేద విద్యార్థుల డబ్బులు దారి మళ్లించడానికి మనసు ఎలా ఒప్పింది. లులు మాల్ కు టి సి ఎస్ కాగ్నిజెంట్ వాటికి తక్కువ ధరకే భూములు అమ్మవలసిన అవసరం ఏమొచ్చింది. మీరు వచ్చిన ఈ 14 నెలల కాలంలో 40 వేల ఎకరాలు రాష్ట్రంలో కార్పొరేట్ సంస్థలకు అమ్మకం చేసింది నిజం కాదా. సింగపూర్ నుంచి ఒక్క పారిశ్రామిక సంస్థలైన తీసుకురాగలిగారా దావోసులో మీ మొఖం దేకినవాడు లేదు ఇది నిజం కాదా. రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం పేరిట మీరు చేస్తున్న ఆకృత్యాలు చూసి పెట్టుబడులు పెట్టడానికి ఏ పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారు. అమరావతి భూ కుంభకోణాల సంగతి ఏమిటి మీరు వచ్చిన తర్వాత చేసింది ఏమీ లేదు ప్రజలు అన్నీ గమనిస్తున్నారు రాబోయే కాలంలో ఈవీఎం ప్రభుత్వం కాకుండా ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుంది తప్పకుండా వైయస్ జగన్ ముఖ్యమంత్రి అవుతారు. ఇప్పుడు మీరు ఏదైతే రెడ్బుక్ పేరిట అక్రమాలు చేస్తున్నారో ప్రతిదానికి తప్పక మూల్యం చెల్లించుకోక తప్పదు

## పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణి చేసిన మాధవరం కాంతారావు



**కూకట్ పల్లి,ఆగస్టు4(వార్తాప్రభ):**కూకట్ పల్లి స్వచ్ఛ భారత్ కన్వీనర్ నర్వ పవన్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాధవరం కాంతారావు,నరేన్, తోట రమేష్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్ర,విటల్, వినోద్,అంజి రెడ్డి,రేవతి,నాగలక్ష్మి, స్వర్ణ, ప్రేమ్,సూరిబాబు,మరియు సాయి గణేష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 3 ఏం కార్ కేర్ స్టూడియో 3 బ్రాంచ్ ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,ఆగష్టు 4 (వార్తాప్రభ):**కోకాపేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 3 ఎం కార్ కేర్ స్టూడియో ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తో కలిసి ప్రారంభించిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ 3ఎం కార్ కేర్ స్టూడియో వారి 3వ బ్రాంచ్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని, నల్లగండ్ల,కొంపల్లి,కోకపెట్ ప్రాంత పరిసర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని, ప్రీమియం 3ఎం కార్ కేర్ సర్వీసులు డేటాయిలింగ్, పెయింట్ ప్రొటెక్షన్,టీంటింగ్, వంటి మొదలగు కార్ సర్విస్ లు లభించునని,కస్టమర్లకు సరమైన ధరలకు,నాణ్యత ప్రమాణాలతో సేవలు అందించునని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థమై మృత్యుంజయ హోమం!!

*ఉద్యోగులు, వారి కుటుంబాలు ఆరోగ్యంగా జీవించాలి*

*ఎన్టీపిసి ఈడి చందన్ కుమార్ సమంత*



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 4 (వార్తాప్రభ ప్రతినిధి )**శ్రావణమాసం సందర్భంగా ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్షిప్ లోని హరిహర దేవాలయంలో లోక కళ్యాణార్థమై ఎన్టీపిసి ఈడి చందన్ కుమార్ సమంత, రాఖీ సమంత దంపతులు ఇరువురు కలిసి సోమవారం మృత్యుంజయ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ఈ సందర్భంగా మృత్యుంజయ హోమం విశిష్టతను వేద పండితులు క్లుప్తంగా వివరించారు. ఉద్యోగులు, వారి కుటుంబాలు ఆరోగ్యంగా జీవించాలి అని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ యొక్క హోమం కార్యక్రమంలో సంస్థకు చెందిన వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, ఎగ్జిక్యూటివ్స్, అసోసియేషన్ గుర్తింపు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మురుగునీటి ప్రవాహం సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలి

*గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్*




**మల్కాజ్ గిరి : ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మల్కాజ్ గిరి సర్కిల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని చిన్మయి మార్గ్ లో నెలకొన్న వర్షపు నీటి ప్రవాహం వెళ్లడానికి ఏర్పాటుచేసిన వెంట్ చిన్నగా ఉండడం వల్ల వరద నీటి ప్రవాహం సజావుగా ప్రవహించడం లేదని డిసి జకియాసుల్తానా, ఏసీపీ శ్రీనివాస్, ఈఈ లక్ష్మణ్, టి పి ఎస్ సంగీత, డి ఈ లౌక్య దృష్టికి తీసుకెళ్లారు. వెంట్ వెడల్పు పెంచడానికి అడ్డుగా ఉన్న రెండు ఇండ్లను మార్కింగ్ చేశారని వారికి నష్టపరిహారం చెల్లించి వెంట వెడల్పు పెంచి మురుగునీటి ప్రవాహం సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కోసం త్వరలో జిల్లాల పర్యటన

*అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా*





**హైదరాబాద్ : ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అగర్వాల్ సమాజ్ సభ్యుల సభ్యత్వ నమోదు కోసం త్వరలో తెలంగాణ లోని జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నట్లు అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా వెల్లడించారు. హైదరాబాద్ బషీర్ బాగ్ రాఘవ రత్న టవర్ లో ఉన్న అగర్వాల్ సమాజ్ మీటింగ్ హాల్ లో అగర్వాల్ సమాజ్ కమిటీ సభ్యుల కార్య నిర్వాహక కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల్లో విడతల వారీగా పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపడతామని పేర్కొన్నారు. అగర్వాల్ సమాజ్ భవిష్యత్ ప్రణాళికల గురించి తెలిపి సభ్యత్వ ప్రచారాన్ని పెంచాల్సిన అవసరాన్ని ఈ సమావేశంలో ఆయన వివరించారు. ఈ సమావేశంలో సభ్యత్వ రుసుమును ఒక సంవత్సరానికి రూ. 350 నుండి రెండు సంవత్సరాలకు రూ. 21కి తగ్గించడంపై చర్చ జరిపారు. కుటుంబంలో 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి సభ్యత్వం తప్పనిసరి చేయడం, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారికి ఉచితంగా సభ్యత్వం కల్పించడం వంటి సమస్యలపై చర్చ జరిగింది. సమాజంలోని సభ్యులందరితో కలిసి పనిచేస్తున్న ఉద్యోగుల కోసం ప్రివిలేజ్ కార్డును అందించడంపై కూడా చర్చించారు. అనంతరం అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధికారిక వెబ్‌సైట్ ప్రారంభంపై చర్చించారు.

## సింబాకు బంగారు పథకం!!

- రాష్ట్రస్థాయి పోలీస్ సేవలకు గుర్తింపుగా ఎంపిక
- గంజాయి, డ్రగ్స్ నివారించడానికి నార్కోటిక్ డాగ్
- అభినందించిన సీపీ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 4 (వార్తాప్రభ ప్రతినిధి)**రాష్ట్రస్థాయి పోలీసు డ్యూటీ మీట్ లో సింబా బంగారు పతకం సాధించినట్లు ప్రకటనలో వివరాలను వెల్లడించారు రామగుండం పోలీసు కమిషనరేట్ కార్యాలయం. బంగారు పతకం సాధించిన సింబాకు సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందనలు తెలియజేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నివారించడానికి నార్కోటిక్ డాగ్ సేవలు అభినందనీయమని తెలిపారు. అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయి, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలు గుర్తించి పట్టుకోవడానికి నార్కోటిక్ డాగ్‌ను కేటాయించడం జరిగిందని తెలిపారు. వచ్చే యేడాది ఫిబ్రవరి పూణేలో జరిగే నేషనల్ పోలీస్ డ్యూటీ మీట్ లో సైతం పాల్గొని పథకాలు సాధించాలని సూచించారు.

## ప్రజాపాలన... ప్రభుత్వమా నీవు ఎక్కడ...?

- వికలాంగులు, చేయూత పెన్షన్ ఎటుపోయినవి..?
- మోనార్ దుర్గా ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి - టిఆర్వీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
- కృష్ణ మాదిగ ఈనెల 13న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించే వికలాంగుల మరియు చేయూత పింఛన్దారుల మహాగర్జ సదస్సుకు లక్షలాదిరిగా రావాలనిపిలుపునిచ్చారు



**జవహర్ నగర్, ఆగస్టు 04:(వార్తా ప్రభ)**తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి - టిఆర్వీఎస్ వ్యస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ మున్నా ఆదేశాలానుసారం ఈరోజు జవహర్ నగర్ లో చేయూత పింఛన్ దారుల సమావేశంలోఏర్పాటు చెయ్యడం ఈ కార్యక్రమంలో టీఆర్వీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక సభల్లో అనేక వేదికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోను అధికారంలోకి వచ్చిన నెల నుంచే రాష్ట్రంలో వృద్ధుల, వితంతువుల, గీతా కార్మికుల, బీడీ కార్మికుల, ఒంటరి మహిళల, చేనేత కార్మికుల మరియు ఇతర సామాజిక పింఛన్లను 4000 వేలకు పెంచుతామని, వికలాంగుల పెన్షన్లను 6000 పెంచుతామని చెప్పి పెన్షన్ దారుల ఓట్లను కొల్లగొట్టి అధికారం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తయిన పింఛన్ దారులకు ఇచ్చిన హామీ మేరకు నేటికీ పింఛన్లు పెంచకపోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. ముఖ్యంగా సమాజంలో అట్టడుగున ఉండి దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6000 పింఛన్ ఇవ్వడంతో పాటు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమంతవంతంగా అమలు చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామని హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 20 నెలల తన పరిపాలనలో వికలాంగుల సమాజానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చక పోగా రాష్ట్రంలో నూతన పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న పెన్షన్ దారులకు సైతం కొత్త పింఛన్లు మంజూరు చేయకుండా గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పింఛన్లనే ఇస్తూ తమ కాంగ్రెస్ పాలన ప్రజల పాలన ప్రజాపాలన అంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న తీరు నిరసిస్తూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడంతో పాటు వృద్ధులు వితంతువులు గీతా కార్మికులు బీడీ కార్మికులు చేనేత కార్మికులకు మరియు ఇతర సామాజిక పింఛన్ దారులకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే పింఛన్లు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగుల ఆత్మ బంధువు ఆరోగ్యశ్రీ స్ఫూర్తిదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో ఆగస్టు 13న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించే వికలాంగుల మరియు చేయూత పింఛన్దారుల మహాగర్జన సదస్సుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుంచి చేయూత పెన్షన్ దారులు లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

## పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించండి

*మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి*





**మేడ్చల్ మల్కాజిగిరి : ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వంద మందిరోగులకు ఎక్స్పైరీ డేట్ చూసి జాగ్రత్తగా ఇచ్చి, అందులో ఒక్కరికి డేట్ చూడకుండా ఇస్తే వంద మందిరోగులకు చేసిన వైద్యం కనిపించకుండా పోతుందని, ఫార్మసి సిబ్బంది ఎప్పటికప్పుడు మెడిసిన్ ఎక్స్పైరీ డేట్ చెక్ చేస్తూ, ఆన్ లైన్ లోనే కాకుండా మ్యానువల్ గా రిజిష్టర్లను కూడా నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉంటూ పేషంట్లకు మందులు పంపిణీ చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి వైద్య సిబ్బందికి సూచించారు. సోమవారం ఘట్కేసర్ మండలంలోని ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎఎన్ సి ఎన్ని కేసులు మిస్ అవుతున్నాయని, పరీక్షలకు రానివారిని ఏవిధంగా గుర్తిస్తున్నారని గైనకాలజిస్టు డాక్టరును అడిగి తెలుసుకున్నారు. ఎఎన్ సి పరీక్షలకురానివారిని గుర్తించి ఆశావర్కర్లు, ఎఎంసిల ద్వారా వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలని కలెక్టరు తెలిపారు. ప్రతి నెల ఎన్ని కేసులు సి సెక్షన్ అవుతున్నాయని, సి సెక్షన్ వరకు వెళ్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేలా పేషంట్లకు జాగ్రత్తలు, సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఇన్ పేషంట్లు గా ఉన్న చిన్నారులతో ఏమైంది ఇప్పుడు ఎలా ఉంది, ఎం చదువుతున్నారు , జ్వరం తగ్గిపోతుందని కలెక్టరు మాట్లాడారు. ఎస్సెన్షియల్ మెడిసిన్ ఇన్డెంట్ ను పరిశీలించి, మందులు ఎలా తెప్పిస్తున్నారని అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీని పరిశీలించిరోజుకు ఎన్ని పరీక్షలు చేస్తున్నారని,ఇక్కడ ఎన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ఇక్కడ లేని పరీక్షలు ఎక్కడ చేయిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎక్స్ రే విభాగాన్ని పరిశీలించి డిజిటల్ ఎక్స్ రే ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఫోటోగ్రఫి మిషిన్స్ ను పరిశీలించి 5 మిషిన్లు సరిపోతున్నాయా అని కలెక్టరు అడుగగా, సరిపోతున్నాయని మెడికల్ ఆఫీసర్ సమాధానమిచ్చారు. ఓపి పేషంట్ల నమోదు రిజిస్ట్రేషన్ హిస్టరీ అప్ డేట్ అవుతుందా అని కలెక్టర్ ఆరా తీసారు. కలెక్టర్ ఆసుపత్రి మొత్తం కలియ తిరిగి పరిశీలించి, అవసరమైన వైద్య పరికరాలకు, మరమ్మత్తులకు ఎస్టిమేషన్స్ వేసి తనకు పంపాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది హాజరు పట్టిక ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్య శాఖను బలోపేతం చేస్తూ పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతుందని దానికి అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని, జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలను పటిష్టంగా పర్యవేక్షిస్తున్నామన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన, మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ తహాసీల్దారు రజని, మెడికల్ ఆఫీసర్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## అండగా నిలిచిన దోస్తాన్!!

*మిత్రుని కుటుంబానికి 30వేలు ఆర్థిక సహాయం*

*స్నేహమంటే ఇదేరా అని చాటి చెప్పిన జడ్పీ స్కూల్ మిత్రబృందం*



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 4 (వార్తాప్రభ ప్రతినిధి)** కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సయ్యద్ మహమ్మద్ కుటుంబానికి 1986 87 సంవత్సరంలో రామగుండం జడ్పీహెచ్ స్కూల్లో పదవ తరగతి పూర్తి చేసిన మిత్రబృంధం కలిసి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్నేహితుల దినోత్సవం సందర్భంగా అందజేశారు. సయ్యద్ కుటుంబం ఒంటరిది అనే భావన కలగనివ్వమని ఇకముందు వారి కుటుంబానికి ఆసరాగా నిలుస్తామని మిత్రుడు ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుల పోచం, అలీ బాబు, హమీజుద్దీన్ సత్యనారాయణ, రవీందర్ రావు, శేషు, మొయినుద్దీన్, ఉప్పల్, హేమంత్ కృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**నిజాంపేట్ ఆగస్టు 4, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 33, 31 వ డివిజన్లలో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల ఈ సందర్భంగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి తోపాటు పాల్గొన్నారు. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం సి జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, బీసీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, 33 వ డివిజన్ అధ్యక్షులు పి ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, 31వ డివిజన్ అధ్యక్షులు పితాని శ్రీనివాసరావు, నరసింహారావు, రాంచందర్ నాయక్, దాల్ నాయుడు, ఆటో శ్రీను, గౌస్ బాయ్, భుజంగ రెడ్డి, రాయుడు, వెంకట్ రెడ్డి, సరితా రెడ్డి., రాధా జ్యోతి, ధనలక్ష్మి, నవ్య బేకరీ, సత్యవతి, చిరంజీవి ,ఈశ్వర్, రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ గడ్డపై మరోమారు బిఆర్ఎస్ జెండాను ఎగురవేద్దాం....

*"మాగంటి గోపీనాథ్" కు అంకితం ఇద్దాం.*

*మాగంటి గోపీనాథ్ సంతాప సభలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్*



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 4, (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ పిజెఆర్ గ్రౌండ్స్ లో నిర్వహించిన దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మైనార్టీ నాయకులు మహమ్మద్ సద్దార్ ల సంతాప సభ కార్యక్రమానికి ఆదివారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, మాజీ ఉప ముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, జూబ్లీ హిల్స్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర మాజీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మైనార్టీ నాయకులు మహమ్మద్ సద్దార్ ల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మాగంటి గోపీనాథ్ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఇంట్లో కుటుంబ సభ్యుడిగా మెలుగుతూ ప్రతి ఒక్క నిరుపేదను ఆదుకున్న నిరాడంబర నాయకుడు గోపీనాథ్ అని అన్నారు. ఇంటికి వెళ్ళిన ప్రతి ఒక్కరిని ఉట్టి చేతులతో పంపించకుండా తోచిన సాయం చేస్తూ అందరిని తనవారిగా చూసుకున్న నాయకులు మాగంటి గోపీనాథ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతా మాగంటి గోపీనాథ్, గోపీనాథ్ కుటుంబసభ్యులు, మహమ్మద్ సద్దార్ కుటుంబ సభ్యులు, కార్పొరేటర్లు దేదీప్య రావు, రాజ్ కుమార్, మాజీ కార్పొరేటర్ శ్యామ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు కృష్ణమోహన్, సీనియర్ నాయకులు అబ్దుల్లా సోహెల్, ఖదీర్ భాయ్, మహిళా నాయకురాలు మేరీ లతో పాటు పలు డివిజన్లు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీ4 కార్యక్రమం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శం.

● ఆగిరిపల్లిలో విస్తృతంగా పర్యటించిన నితిన్ కృష్ణ కనస్ట్రక్షన్స్ అధినేత కొలుసు నితిన్ కృష్ణ ● 10 బంగారు కుటుంబాలు ఆర్థికాభివృద్ధికి మొదటి విడతగా రూ.10 లక్షల విలువైన పాడిపశువులు ఉపకరణాలు అందజేత.



**ఆగిరిపల్లి, ఆగష్టు,04( వార్తాప్రభ):** రాష్ట్రంలో పేదరికం లేని సమాజ స్థాపనకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పానికి మార్గదర్శిలుగా తాము పూర్తిగా సహకరిస్తా మని నితిన్ కృష్ణ కనస్ట్రక్షన్స్ అధినేత కొలుసు నితిన్ కృష్ణ చెప్పారు. ఆగిరిపల్లిలో సోమవారం విస్తృతంగా తిరిగి తాను దత్తత తీసుకున్న కుటుంబాలను కలుసుకుని ఆర్థికాభివృద్ధికి వారు కోరుకున్న షుమారు 10 లక్షలు రూపాయల విలువైన పాడి పశు వులు,తోపుడు బళ్ళు, సైకిల్, కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా నితిన్ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ముఖ్యమంతి చంద్రబాబు పీ4 కార్యక్రమాన్ని నూజివీడు నియోజక వర్గంలో ఆగిరిపల్లిలో లాంఛనంగా ప్రారంభించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఫేస్ -1 గా మొదటి విడతలో 10 కుటుంబాలను ఇంటింటికి స్వయంగా వెళ్ళి వారు కోరుకున్న రూ 10 లక్షలతో ఉపకరణాలు అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఆగిరిపల్లిలో బయో గ్యాస్ పరిశ్రమను స్థాపించి స్థానిక 600 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. సమాజంలో అత్యంత పేదరికంలో ఉన్న 20 శాతం కుటుంబాలను ధనవంతులైన 10 శాతం పారిశ్రామికవేత్తలు దత్తత తీసుకుని వారి జీవనోపాధి మెరుగుదల, జీవన ప్రమాణాల స్థాయి పెంపుదలకు సహకారం అందించడమే పీ4 లక్ష్యమన్నారు. పీ4 కార్యక్రమం దేశంలోనే ఏ రాష్ట్రం అమలు చేయని విన్నూత్న కార్యక్రమమని, అటువంటి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టి మన రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతంగా నిలిపారన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించేందుకు పీ4 కార్యక్రమం మంచి వేదికన్నారు. సమాజంలో పేదరికం కారణంగా అనీముత్యాల్లాంటి పిల్లలు విద్యను అభ్యసించేలా మార్గదర్సులు చేయూత అందిస్తారన్నారు. అంతేకాక బంగారు కుటుంబాలకి వారి చేతివృత్తులకు అవసరమైన చేయూతను అందిస్తే స్వంతంగా వ్యాపారాన్ని ప్రారంభించి తమ జీవన ప్రమాణాల స్థాయిని మెరుగుపరిచేందుకు అవసరమైన చేయూత అందిస్తామని, అంతేకాక బంగారు కుటుంబాలలో విద్య నభ్యసించిన యువతకు వారికి అభిరుచి కలిగిన రంగంలో నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నేటి బంగారుకుటుంబాలే రేపటి మార్గదర్సులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తాను పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు సిఇవో, నియోజక వర్గ ప్రత్యేక అధికారి యం.శ్రీహరి, తహశీల్దారు పి.యన్.వి.ప్రసాదు, యంపిడివో బి.భార్గవి,మండల వివిధ శాఖలు అధికారులు, వివిధ గ్రామాలు సర్పంచులు, స్థానిక ప్రముఖులు,కూటమి నాయకులు, బంగారు కుటుంబాలు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మండల టీడీపీ అధ్యక్షుడిగా వీరంరెడ్డి కాశీబాబు

## ప్రకటించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కిర్లంపూడి, ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలో తెలుగుదేశం పార్టీని అహర్నిశలు కష్టపడి బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షుడు వీరంరెడ్డి కాశీబాబు అన్నారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహం నందు జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన సుదీర్ఘ సమావేశంలో పార్టీ సంస్థాగత ఎన్నికలు కూడా నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గంలోని కిర్లంపూడి మండల పార్టీ అధ్యక్షుడిగా భూపాలపట్నం గ్రామానికి చెందిన వీరంరెడ్డి రామలింగేశ్వరరావు (కాశీ బాబు)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షుడు వీరంరెడ్డి కాశీబాబు మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ కు, నియోజకవర్గంలోని టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, పార్టీ కోసం అహర్నిశలు పని చేసి పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. వీరంరెడ్డి కాశీబాబుని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, భూపాలపట్నం ప్రసాద్ తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల ఉపాధ్యక్షుడిగా ఆళ్ల శ్రీమన్నారాయణ, మండల ప్రధాన కార్యదర్శిగా గొడే దొరబాబు, మండల కార్యనిర్వాహక కార్యదర్శులుగాగా జంపన రవివర్మ, పెనగంటి బాబ్జి, కాకిలేటి వెంకట రాజు, మండల కార్యదర్శిగా మోరా సత్తిబాబు, సేనాపతి గంగబాబు, నీలం వీరబాబు, మండల కోశాధికారిగా పిరాట్ల కృష్ణమూర్తిని నియమించారు. ఈ సందర్భంగా ఎన్నికైన మండల పార్టీ నూతన కమిటీని పలువురు అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు.

# నిజామాబాద్ జిల్లా కలం స్నేహం స్నేహితుల దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్ ఆగష్టు 4, (వార్తాప్రభ) :** జాతీయ స్నేహితుల దినోత్సవ సందర్భంగాఘనంగా వైభవోపేతంగా ఘన చరిత్ర గల నిజామాబాద్ జిల్లాలోఆగస్టు 3వ తేదీ ఆదివారం రోజున శ్రీమాన్ గోపాల్ ఆచార్య ఆధ్వర్యంలో కలంస్నేహం ఉపాధ్యక్షులు హరిరమణ పర్యవేక్షణలో జాతీయ కో ఆర్డినేటర్ సుధా మండవ, జాతీయ సాంస్కృతిక కార్యదర్శి మాధురి భూషణ్, జిల్లా అధ్యక్షురాలు సిహెచ్.వరలక్ష్మి, సభ్యురాలు రాధ చెట్కూరి సమన్వయకర్తలుగామున్నూరు కాపు సంఘం ఎల్లమ్మ గుట్ట నిజామాబాద్ లో జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలు 100కు పైగా సభ్యులతో నిర్వహించడం జరిగింది. వ్యవస్థాపక అధ్యక్షులు లిరిక్ రైటర్ సినీ దర్శకులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య గారి ఆధ్వర్యంలో కనుల పండుగ జరిగాయి. ఈ వేడుకలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ముఖ్యఅతిథి శ్రీ గౌరవనీయులు శ్రీ ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా గారు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీయుత శాసనసభ్యులు మాట్లాడుతూ స్నేహమనేది విశిష్టమైనదని, కళలను ప్రోత్సహిస్తున్న కలం స్నేహం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య గారిని జాతీయ ఉపాధ్యక్షులు హరిప్రియ గారిని సమర్ధనీయ బృందాన్ని అభినందించారు. కళలు మానవ వికాసానికి తోడ్పడతాయని. ఆ కళలపట్ల ఇంతమంది మహిళలు ఆసక్తి కనబరచడం అద్భుతంగా ఉందని ఈ కార్యక్రమాన్ని చూచి ప్రశంసించడం జరిగినది. తదుపరి జోయలుక్కిన్ నిర్వహించినలక్కీ డ్రా తీయడం జరిగిందితదుపరి జి.ఆర్.సుజాత సూర్యరాజ్ సంస్కృతి హైదరాబాద్ వారుకళలను కాంచడం తన ఆకాంక్ష అని తెలియజేశారు. భూమేష్ లక్ష్మి దంపతులు సామాజిక సేవతో జరుపుతున్న వారు కళలు సమాజాన్ని ప్రగతిపథంలోకి తీసుకు వెళ్తాయని తెలియజేశారు. డాక్టర్ మద్దుకూరి సాయిబాబు గారు ఒక పాట నమూనా ద్వారా కళాత్మకంగా ప్రసంగించారు. డాక్టర్ ఐశ్వర్య గారు మాట్లాడుతూ ఇటువంటి కళా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి వ్యవస్థాపక అధ్యక్షులు వారిని,సమర్ధనీయ బృందాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాసర్ల నరేష్ గారు, తిరుమల శ్రీనివాస్ ఆర్య గారు,విరాట్ శ్రీమన్నారాయణ చారి గారు ,కళా గోపాల్ గారు, జి శివనాగమణి గారు అద్భుతంగా మైన ప్రసంగాలు చేశారు. జాతీయ కలం స్నేహ జాతీయ ఉపాధ్యక్షురాలు శ్రీమతి హరి రమ లలిత కళలను వెలికితీస్తూ మంచి వేదికను కల్పించి సాహిత్య పరంగా సంగీత పరంగా కళాతృష్ణను తీరుస్తూ, సామాజిక స్పృహతో సృజనను వెలికితీస్తోందని తెలిపారు,కళాకారులలో కవులలో మేము ఏదైనా చేయగలమనే ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్న శ్రీమాన్ గోపాల్ ఆచార్య గారిని గీత శ్రీ స్వర్గం సావిత్రి రవి దేశాయి తెలిపారు వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య గారు మాట్లాడుతూ మహిళా సాధికారతకై సృష్టించిన ఈ కలం స్నేహం అనుబంధ సంస్థలు నేడు విరాజిల్లుతూ ఎంతోమంది కళాకారులను తీర్చిదిద్దుతోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కలం స్నేహం అడ్మిన్ ప్యానల్ నుంచి జాతీయ గౌరవాధ్యక్షురాలు,లయన్ అరుణకుమారి,జాతీయ ప్రధాన కార్యదర్శి గీతాశ్రీ స్వర్గం,జాతీయ కోశాధికారి సావిత్రి రవి దేశాయ్,జాతీయ కన్వీనర్ రాధిక కానుగు,చిత్ర స్నేహం ప్రధాన అడ్మిన్ గౌతమి,కో అడ్మిన్ కృష్ణ మోహిని,నాట్య స్నేహం ప్రధాన అడ్మిన్ సరళ కొండన్,కథాస్నేహం కో అడ్మిన్ పద్మజ అంద్రాజు,స్వర స్నేహం అడ్మిన్ శ్వేత,పోస్టర్ విభాగం శ్రీలత,ప్రయాగ, స్వరస్నేహం నిర్వాహకురాలు రాధా మేడిపల్లి, జాతీయ డిజిటల్ కో ఆర్డినేటర్ సంధ్యా శర్మ జిల్లాల ప్రెసిడెంట్ ప్యానెల్ నుంచి దేవి ప్రియ నిర్మల్ ఉపాధ్యక్షురాలు శ్యామలరాణి కార్యదర్శి,మెదక్ జిల్లా -భాగ్య అశోక్,కరీంనగర్ జిల్లా -మాసం సీమ కోశాధికారి భవాని శర్మ కార్యవర్గ సభ్యులు వనజశర్మ ముత్యపు భాగ్యలక్ష్మి-జగిత్యాల, జిల్లా ఉపాధ్యక్షులు కంకటి సవిత, శ్రీలక్ష్మి అధ్యక్షులు రాచర్ల సులోచన-రంగారెడ్డి ,భాగ్య అశోక్-మెదక్,రచన-జగిత్యాల స్వర స్నేహం, అనాసి జ్యోతి -పెద్దపల్లి,రామగిరి నిర్మల హైదరాబాద్కామారెడ్డి జిల్లా కార్యవర్గం -కోట్ల గంగామణి,బండారి హారికతెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండిహాజరయిన మిత్రులు...కడారి దశరథ్,నాగరాజు ,డి.నందిని ,దేవిప్రియ,తోట గంగాధర్,ఎస్. భూమన్నయాదవ్, కే.సుజాత,ప్రణవ శ్రీ ,మమత లోకం,సరక్షి,కవితగౌడ్, అనిల,మృదుల,శోభ,హర్ష వీణ,శ్రీ ధృతి, జి నందిని,,జి హర్షిని,రావుల గంగన్న,జి.జ్యోతి,శ్యామలరాణి, టి వాణిశ్రీ,మహేష్ సింగర్ ,భారతిదాసర్ల అంజయ్య,సుజాత సంగీతం,కవిత రాణి,వేణు గోపాల్,ఎస్ కిషన్,నరసింహ చారి,సుశీల ,శైలజ, ప్రొఫెసర్ డాక్టర్ హారిక, హర్షిత , రిద్ది,సిర్ప లింగం,యశోద,రాధ,సమత, అంకిత,శివ,సరస్వతి మొదలైనవారు పాల్గొన్నారు.

# పనిచేయని ఫోన్లు తీసుకోండి



**కంకిపాడు ఆగస్టు 4 (వార్తా ప్రభ, ప్రతినిధి)**ప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ %ఊ%హెల్పర్స్ యూనియన్ మరియు సీఐటీయూ (అనుబంధం )ఆధ్వర్యంలో కంకిపాడు సిడిపిఓ కార్యాలయం నందు సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అంగనవాడి కార్యాలయం నిర్వహణకు సిబ్బందికి ఇచ్చిన ఫోనులు పనిచేయని కారణంగా వాటిని ఆఫీస్ కి తిరిగి ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు ట్ నరేష్ మాట్లాడుతూ పనిచేయని ఫోన్లు అంగన్వాడి సిబ్బంది తిరిగి ఆఫీస్ కి ఇస్తుంటే వారిపై సిడిపిఓ కార్యాలయం సిబ్బంది తలుపులు మూస్తూ అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు అన్వాడి వర్కర్స్ పదో తరగతి క్వాలిఫికేషన్ తో ఈ ఉద్యోగాలు చేస్తున్నారని వారిని ఈ గవర్నమెంట్ అనేక రకాల యాప్స్ ద్వారా మానసికంగా ఒత్తిడి గురి చేస్తున్నారన్నారు. బాలింతలకు గర్భిణీలకు చిన్న పిల్లలకు ఫేస్ యాప్ రద్దు చేయాలని సెంటర్ నిర్వహణకు ఒక యాప్ మాత్రమే వినియోగించాలని డిమాండ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2022లో ఫోన్ ఇచ్చారు ఆ ఫోన్లు ఇప్పుడు సరిగా పనిచేయట్లేదు యాప్లు డౌన్లోడ్ చేయడానికి నెట్ అందుకోవడం లేదు పనిచేయటం లేదు అంగన్వాడి లకు ట్రైనింగు ఇవ్వలేదు రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరుకులు పంపిణీ మొత్తం ఆన్లైన్ ద్వారానే చేయాలని పై అధికారులు ఒత్తిడితో అనారోగ్యాల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ఫోన్లు ఇచ్చి నిర్వహణకు ఒక యాప్ ద్వారా చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వై నళిని కుమారి, ఎమ్ రేవతి, వై లక్ష్మీ ప్రసన్న,విజయలక్ష్మి, హసీనబీ, ఎస్.కె మీరాభి, కనక రత్నం,బి కాలేశ్వరి,రమా, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మా పిల్లలకు ఇంకా...తల్లికి వందనం డబ్బులు పడలేదు...!

*మైలవరం నారాయణ స్కూల్ వద్ద మరోసారి ఆందోళనకు దిగిన తల్లిదండ్రులు*

*స్కూల్ సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తల్లుల ఖాతాల్లో డబ్బులు జామకాలేదంటూ పేరెంట్స్ ఆవేదన*

*పాఠశాల గేటు వద్ద బైఠాయించిన విద్యార్థుల తల్లిదండ్రులు*



మైలవరం:**ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మా పిల్లలకు నేటికీ బ్యాంకు ఖాతాల్లో తల్లికి వందనం డబ్బులు పడలేదని,జూలై 30 వ తేదీ తర్వాత డబ్బులు పడకపోతే పాఠశాల తామే కడతామని స్కూల్ ఏజీఎం హరీష్ తల్లిదండ్రులకు ఇచ్చిన హామీ ఏమైందని ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నారాయణ స్కూల్ వద్ద తల్లిదండ్రులు సోమవారం మరోసారి ఆందోళనకు దిగారు. డబ్బులు కట్టినట్టు రిసిప్ట్ ఇవ్వకపోతే ఇక్కడ నుంచి కదిలేది లేదని పాఠశాల గేటు వద్ద తల్లిదండ్రులు బైఠాయించారు. ప్రిన్సిపాల్,స్కూల్ సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తల్లుల ఖాతాల్లో డబ్బులు జామకాలేదంటూ పేరెంట్స్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇచ్చిన హామీపై సరియైన సమాధానమే లేదని ఆగ్రహించారు. స్థానిక పోలీసులు, తెదేపా నాయకుల సమక్షంలో స్కూల్ డిజిఎం మురళీ తల్లిదండ్రులకు కొన్ని సూచనలు చేశారు. మొత్తం 189 మంది విద్యార్థులకు తల్లికి వందనం సమకాలేదని,ఈ నెల 20వ తేదీ లోగా ప్రభుత్వం నుంచి తల్లికి వందనం డబ్బులు జమ కాని పక్షంలో తామే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తల్లికి వందనం పథకానికి ఎవరైతే ఎలిజిబుల్ అయ్యారో వారు గ్రామ సచివాలయం నుంచి ఎలిజిబుల్ ఫారం ఇచ్చినట్లయితే రిసిప్ట్ లెటర్ ఇస్తామని, వారికి మాత్రమే రూ.13 వేలు మినహాయింపు ఉంటుందని స్పష్టం చేశారు.



# చంద్రబాబు అబద్ధాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి



**కంకిపాడు ఆగస్టు 4 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండల కేంద్రమైన కంకిపాడు లోని రాయల్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ పై మండల స్థాయి కార్యకర్తల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెనమలూరు నియోజకవర్గం సమన్వయకర్త దేవ భక్తుని చక్రవర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసి మభ్యపెడుతున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలుపరచకుండా చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేసే విధానాలను కార్యకర్తలు విస్తృతంగా గ్రామాల్లో పర్యటించి ప్రజలకు తెలియపరచాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో పరిధిలకు, రైతులకు జరిగిన మేలు, కూటమి ప్రభుత్వం ప్రజలను, రైతులను ఏ విధంగా మోసం చేస్తుందో తేడాలను తెలియపరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీహరి రాణి, జడ్పిటిసి సభ్యులు బాకీ బాబు, వైసిపి జిల్లా నాయకులు నత్త వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఓంకారం, వివిధ గ్రామాల నుంచి వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "సంస్కారం" కోల్పోతున్న యువత.

## నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆత్మీయ గురువులదే - సి.వై ఎఫ్. జిల్లా సమావేశంలో డా. మూర్తి రాజు



**కాకినాడ: ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నేటి సమాజంలో పల్లెటూరు నుంచి పట్నం వరకు యువత సంస్కారం కోల్పోతు న్నారని దానికి ప్రధాన కారణం సోషల్ మీడియా అని సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ రెవరెండ్ డా. బి.హెచ్.వి మూర్తి రాజు తెలిపారు. సోమవారం సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ ప్రధాన కార్యాలయంలో "జిల్లా సమావేశం" జరిగింది. ఈ సందర్భంగా మూర్తి రాజు మాట్లాడుతూ సోషల్ మీడియాలో గూగుల్ సెర్చ్ ని లిమిట్ చేయాల్సిన బాధ్యత పెద్దలదే అన్నారు. గూగుల్ లో ఒక సమాచారం గురించి వెతికితే యువతను పాడు చేసే అనేక రకాల వీడియోలు, సమాచారం వస్తుందని అలాంటి సోషల్ మీడియా ఉచ్చులో పడకుండా గూగుల్ సెర్చ్ ని లిమిట్ చేస్తే సమస్త మానవ జీవనశైలి మెరుగు పడుతుందనన్నారు. అందుకే ఈ ఏడాది అక్టోబర్ 1,2 తేదీలలో కాకినాడ మెక్లారిన్ గ్రౌండ్ లో జరగబోవు సి.వై.ఎఫ్ అంతర్జాతీయ యువజన మహోత్సవాలు "సంస్కారం" చూపించు - నేర్పించు అనే అంశంపై యువతీ,యువకులకు సోషల్ మీడియా వాడుకపై అవగాహన, వ్యక్తిత్వ వికాస నిపుణులచే ప్రత్యేక తరగతులు, స్కిల్ డెవలప్మెంట్,జిల్లా పరిశ్రమల అధికారులచే యువతకు స్వయం ఉపాధిపై అవగాహన ఇస్తున్నామన్నారు. అదేవిధంగా ఈ సమావేశాల్లో రెండురోజులు పాటు సాయంత్రం ప్రముఖ గాయనీ గాయకులు,సంగీత విద్వాంసులచే "ఏక్ హమ్ - 4" ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ ఏఓ అనిల్ జాన్సన్,బి ఉషారాణి,ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జంగా గగారిన్, నేషనల్ కోఆర్డినేటర్ జాన్ విక్లిఫ్,సి.వై.ఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ దూది పాల్ శ్రీనివాస్,సి.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాసా సుధీర్ సన్నీ,ఎన్ సి సి జిల్లా అధ్యక్షులు మోస అబ్రహం,సి.వై.ఎఫ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ రెవరెండ్ సునీల్,పెయ్యల నాని బాబు,రాజాల ప్రవీణ్, వారా వినోద్,జీవన్,మచ్చా బుజ్జిబాబు,వల్లూరి నానాజీ, తెలుగు రవి, స్టాన్లీ, నికిల్, చైతన్య పాల్గొన్నారు.

# బ్రౌన్ బెల్ట్ కోటాలో గోల్డ్ మెడల్ సాధించిన శివ సాత్విక్



**,తొర్రూర్,ఆగస్టు 04(వార్తా ప్రభ)** సౌత్ ఇండియా డబ్ల్యూఎఫ్ ఎస్కెఓ ఆధ్వర్యంలో ఈనెల 3వ తారీఖున ఖమ్మం జిల్లాలో జరిగిన అండర్ 12 కరాటే ఛాంపియన్ షిప్ లో స్థానిక శ్రీ నలంద హైస్కూల్ విద్యార్థి కొండ శివసాత్విక్ బ్రౌన్ బెల్ట్ కోట లో గోల్డుమెడల్ సాధించడం పట్ల కోచ్ ఆర్ రాజ్ కుమార్ పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ డీన్ యాకన్న, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేసారు.

# జలహారతి కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు



**జగ్గయ్యపేట ఆగస్టు 4 (వార్తప్రభ)**కృష్ణా జిల్లా 16వ బ్రాంచ్ దేవినేని వెంకటరమణ కెనాల్ గౌరవరం రెగ్యులేటర్ వద్ద సోమవారం నిర్వహించిన జలహారతి కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ , జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య జలహారతి సమర్పించారు. నాగరిక సమాజం సంక్షేమం కోసం జలాన్ని పవిత్రంగా భావించి, భవిష్యత్ తరాలకు సంరక్షించుకోవడం అందరి బాధ్యత అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెనాల్ చైర్మన్ లు, రైతు సంఘం నాయకులు, రైతులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ శరణాలయానికి యాచకుల తరలింపు

*యాచకులు ప్రమాదాల బారిన పడకుండా పోలీసుల వినూత్న ప్రయత్నం*



**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 04(వార్తా ప్రభ ప్రతినిధి):** విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారి పై మతిస్థిమితం లేకుండా సంచరిస్తూ, బిక్షాటన చేస్తున్న వారు నిత్యం ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అలాంటివారిని ప్రమాదాల బారిన పడకుండా కాపాడేందుకు వినూత్న ప్రయత్నం ప్రారంభించారు ఇబ్రహీంపట్నం పోలీసులు. ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ పరిసర ప్రాంతాలలో ఉన్న యాచకులను గుర్తించి వారిని విజయవాడ రాణి గారి తోట అనాధాశ్రయానికి తరలించే ఏర్పాటు చేశారు ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్. సోమవారం సాయంత్రం వారిని గుర్తించి ఆటోలో విజయవాడ తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతవారెవరు లేక దిక్కులేని స్థితిలో ఉండి యాచకులు, మతిస్థిమితం లేని వారు నేషనల్ హైవే మీద నిత్యం ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి అనాధాశ్రమానికి తరలించి వారి భద్రత కొరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సామాజిక బాధ్యతతో అలాంటి వారిని గుర్తించి తమకు సమాచారం అందజేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఎస్సై లక్ష్మణ్,సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనలకు తప్పని ఇక్కట్లు

**అదిలాబాద్, ఆగస్టు 04(వార్తా ప్రభ ప్రతినిధి)** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఏజెన్సీ మండలాల్లో వాగు అవతల ఉన్న ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలకు అష్టకష్టాలు పడుతున్నారు. కొన్ని సందర్భాలలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాగు దాటుతున్నారు. తాజాగా అలాంటి ఘటన ఇందుకు ఉదాహరణగా నిలిచింది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని బోర్లగూడ గ్రామానికి చెందిన జాదవ్ అశ్విని వారం రోజుల కిందట ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో బిడ్డకు జన్మనిచ్చారు. శనివారం తల్లిబిడ్డలను 102 వాహనంలో స్వగ్రామానికి తీసుకువస్తున్న క్రమంలో అనార్ పల్లి గ్రామ శివారులో ఉన్న వాగు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో బిక్కుబిక్కు మంటూ బాలింతను కుటుంబసభ్యులు ఎత్తుకోగా, 102 అంబులెన్స్ పైలట్ చోలే అర్జున్ శిశువును ఎత్తుకుని వాగు దాటారు. ప్రతి ఏటా వర్షాకాలంలో మారుమూల గ్రామస్తులకు వాగులపై వంతెనలు లేక ఇలాంటి కష్టాలు పడాల్సి వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు.

# మచిలీపట్నంలో బిల్డింగ్ పైనుండి పడి పెయింటర్ మృతి.



**మచిలీపట్నం ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నంలోని కృష్ణా కో ఆపరేటివ్ బ్యాంక్ వెనుక బిల్డింగ్ కు పెయింటింగ్ పని చేస్తుండగా జోల సరిగా పట్టుకోకపోవడంతో ఓ వ్యక్తి మృతి చెందిన దుర్ఘటనఘటన మచిలీపట్నంలో నెలకొంది. బిల్డింగ్ బయట గోడలకు పెయింట్ చేయడానికి మోకు/లావు తాడు ఉపయోగించి దానిపై కూర్చుని పెయింటింగ్ చేస్తూ ఉంటారు. దీనిని పెయింటింగ్ పరిభాషలో జోల అని అంటారు. జోల పట్టుకునే వ్యక్తి సరిగ్గా పట్టుకోకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు వాపోతున్నారు. ఏది ఏమైనా ఈ దుర్ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా లేక మరే ఇతర కారణాలవల్ల జరిగిందో పోలీసులు విచారణ లో తేలనుంది. సుకర్లాబాద్ 14వ డివిజన్ కు చెందిన కేశవ అనే పెయింటింగ్ కాంట్రాక్టర్ వద్ద మృతుడు కొన్ని నెలలుగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో మచిలీపట్నం జగన్నాధపురం లో ఒక ఎన్నారై బిల్డింగ్ కు పెయింటింగ్ వర్క్ చేస్తూ ఉండగా బిల్డింగ్ పైనున్న వ్యక్తి తాడును సరిగా పట్టుకోకపోవడం వలన నేరుగా క్రింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానికులు హుటాహుటిన గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని వైద్యులు తెలిపారు. మృతుడు స్వగ్రామం పెడన మండలం కప్పలదొడ్డికి చెందిన వెంకటస్వామి గా పోలీసులు గుర్తించారు. పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పెడన మండల కప్పలదొడ్డి గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. మృతుడికి ఇద్దరు కుమార్తెలు. ఇంటి యజమాని తమకు న్యాయం చేయాలని మృతుడి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## వీరయ్య చౌదరి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సామినేని దంపతులు.



**జగ్గయ్యపేట ఆగస్టు 4 (వార్తప్రభ)**నందిగామ పట్టణం, సీఎం రోడ్డు నందు వత్సవాయి మండలం పాత వేమవరం గ్రామానికి చెందిన జనసేన నాయకులు మాదాల వీరయ్య చౌదరి నూతన గృహప్రవేశం కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన వ్రతం పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మరియు వారి సతీమణి సామినేని విమలభాను . అనంతరం చౌదరి కి నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసి వారికి నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని విధులు బహిష్కరణ

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 4 (వార్తా ప్రభ ప్రతినిధి):** మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆర్ డబ్ల్యూఎస్ కాంట్రాక్టు కార్మికులు సోమవారం విధులు బహిష్కరించారు. మూడు నెలల నుంచి జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబాలను పోషించుకోవడం కష్టమవుతుందన్నారు. వెంటనే తమ వేతనాలు చెల్లించాలని కోరారు. సుమారు 74 మంది కార్మికులు విధులు బహిష్కరించి ఉన్నతాధికారులను కలిసేందుకు వెళ్లారు. దీంతో ఇబ్రహీంపట్నం పంప్ హౌస్ నుంచి కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలాల్లోని 104 గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. పంప్ హౌస్ లో మోటార్లు మరమ్మతులకు గురవడంతో గత మూడు రోజులుగా తాగు నీటి సరఫరా నిలిచిపోయింది. మోటార్లకు మరమ్మతులు పూర్తి చేసి తాగునీరు సరఫరా చేసే క్రమంలో కార్మికులు విధులు బహిష్కరించారు. ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా మున్సిపల్, ఆయా పంచాయతీలు ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు స్నాక్స్ బ్యాగ్ అందజేత



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 04(వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని కాచవరం పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం నాడు విద్యార్థులకు స్నాక్స్ బ్యాగ్స్ అందజేశారు. పాఠశాల ఉర్దూ ఉపాధ్యాయుడు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా విజ్ఞప్తి మేరకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన విశ్రాంత ఉద్యోగి హాజీ మహమ్మద్ ఖలీల్ రెహమాన్, కాచవరం పాఠశాలల్లోని విద్యార్థులకు రాత పుస్తకములు,స్నాక్స్ బ్యాక్స్ వితరణ చేశారు. గత మూడు సంవత్సరాల గా ప్రతి సంవత్సరం విద్యార్థులకు రాత పుస్తకా లు స్నాక్ బ్యాగ్స్ అందిస్తున్నారు. దాత ఖలీరుర్ రెహమాన్ కు పేరెంట్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్ కమిటీ సభ్యులు, గౌసియా,రామారావు, జానబీ,అంకసాల పవన్ గ్రామ పెద్దలు, గోపాల్ రావు, చలపతిరావు, సమీవుల్లా, పూర్వ విద్యార్థి పటాన్ ఖాజా,ఇబ్రహీంపట్నం మండల విద్యాశాఖాధికారులు, పుష్పలత, వీరస్వామి , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని, మూలపాడు సిఆర్ఎంటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## తమిళనాడులో రోడ్డు ప్రమాదం

**పీలేరు, ఆగస్టు 04(వార్తా ప్రభ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లా, పీలేరు మాజీ సర్పంచ్ హుమయున్, కొడుకు, తమ్ముడు ఆసుపత్రిలో చికిత్స ల కోసం చెన్నయ్ కు వెళుతుండగా, తమిళనాడు తిరుత్తని దగ్గర సోమవారం వేకువ జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పీలేరుకు చెందిన ఒకే కుటుంబంలోని మాజీ సర్పంచి హుమయూన్, అతని కొడుకు, తమ్ముడు మొత్తం కుటుంబంలోని ముగ్గురు మృతి చెందినట్లు సమాచారం

## దివ్యాంగులకు బ్యాటరీ సైకిల్లు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట ఆగస్టు 4 (వార్తప్రభ)**పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జగ్గయ్యపేట నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మచిలీపట్నం భారత్ హెవీ ఎలక్ట్రానిక్ కంపెనీ వారి సిఎస్సార్ నిధులతో స్వయం శక్తి విభిన్న ప్రతిభావంతుల నిర్వహణ లో జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీ రాం తాతయ్య చేతులమీదుగా 25 ఎలక్ట్రికల్ బ్యాటరీ సైకిల్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ రాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ఈ బండ్లు ఇచ్చి సహాయం చేసినందుకు భారత్ హెవీ ఎలక్ట్రానిక్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ బండ్లు తీసుకొని రావడానికి ఎంత గానో కృషి చేసిన నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు ని ప్రత్యేకంగా అభినందించారు. పి 4 కార్యక్రమం లో దివ్యాంగులను భాగస్వాములను చేస్తాను అని మాట ఇచ్చారు. అలాగే దివ్యాంగులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు విషయం లో మొదటి ప్రాధాన్యత ఇస్తాము అని చెప్పారు. ఇంకా జగ్గయ్యపేట లో తాసిల్దార్ తో మాట్లాడి దివ్యాంగులకు స్థలం కేటాయించి కార్యాలయ%శీ% కట్టిస్తాను అని చెప్పారు. నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మచిలీపట్నం వెళ్ళడానికి అలాగే ఈ బండ్లు ఇక్కడి వరకు రావడానికి సహాయం చేసిన శాసన సభ్యులు తాతయ్య కి కృతజ్ఞతలు తెలిపారు, అలాగే దివ్యాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వి కామరాజు కి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు భారత్ హెవీ ఎలక్ట్రానిక్ కంపెనీ కంపెనీ లాగా మన చుట్టు పక్కల ఇండస్ట్రీస్ కూడా తమ సి ఎస్సార్ లో నుంచి కనీసం 2శాతం దివ్యాంగుల అభివృద్ధి కి ఖర్చు చేసిన నియోజకవర్గం లో ఉన్న దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నిండుతాయి అని దీనికి మన శాసన సభ్యులు సహకరించవలసినదిగా విన్నవించారు, భోజనాలు అందించిన శ్రీ రాం సుబ్బారావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు గోపాలరావు, కట్టా వెంకట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, నకిరకంటి వెంకట్, సామినేని మనోహర్, కటికల అనిల్, గింజుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 04(వార్తా ప్రభ ప్రతినిధి):**సిఐటియు ఎన్టీఆర్ జిల్లా 12 వ మహాసభలు జయప్రదం కోరుతూ ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులు గా కృష్ణా గుంటూరు జిల్లాల పూర్వ ఎమ్మెల్సీ శ్రీ కె ఎస్ లక్ష్మణరావు, అధ్యక్షులు గా డాక్టర్ మామిడి సీతారామారావు, ప్రధాన కార్యదర్శి గా - యం మహేష్ నియామకం అయ్యారు. ఈ సమావేశ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిత్యం ఆందోళనా పోరాటాలు నిర్వహిస్తున్నది. కార్మిక హక్కులు, సంక్షేమంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థల, దేశీయ పరిశ్రమల రక్షణ, స్వావలంబన కోసం ఐక్య పోరాటాలు నిర్వహిస్తున్నది. సంస్కరణల పేరిట పడుతున్న భారాలపై ప్రజానీకాన్ని చైతన్యవంతం చేస్తున్నది. స్కీమ్ వర్కర్లు, ఇతర అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వారు చేస్తున్న ఆందోళనలకు అండగా నిలుస్తున్నది. ఈ నేపథ్యంలో 2025 సెప్టెంబర్ 14, 15 తేదీల్లో కొండపల్లి పట్టణంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా 12వ మహాసభల జయప్రదానికి ఆర్థిక, హార్థిక తోడ్పాటునందించవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాము. కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షుడు సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు ఎన్ సి హెచ్ సుప్రజ, పిల్లి నరసింహారావు, యం మహేష్, సి హెచ్ సుధాకర్, కె గోపాల్, జిల్లా కోశాధికారి యం శ్రీనివాస్ , విటిపియస్ యుఇఇయు రిజినల్ సెక్రటరీ కె వాసుదేవ్ , నాయకులు ఎ విఠల్ రావు , ఎస్ పాపయ్య, ఎన్ బాబ్జీ, కె నారాయణ, కె బుల్లిమ,డి ఉషా,యం సులోచన, ఎస్ కె బాషా, ఎల్ పార్వతి, కె బేబీ సరోజిని, జి సురేష్, దేవుళ్ళు,సునీత తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాఅవసరవస్తువులను అందజేసిన తుమ్మేపల్లి నరేంద్ర రావు



**జగ్గయ్యపేట ఆగస్టు 4 (వార్తప్రభ)**పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులు, కృష్ణా జిల్లా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తుమ్మేపల్లి నరేంద్ర రావు జన్మదినం సందర్భంగా ఆదివారం రాత్రి ఆయన నివాసం లో శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో తుమ్మేపల్లి నరేంద్ర రావు దంపతులకు ఘనంగా సన్మానించారు. అనంతరం నిలుపేద కుటుంబ నికి రంగా శివయ్య కు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు ఎన్టీఆర్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పేరూరి నరసింహారావు , జిల్లా కార్యదర్శి పెనుగొండ రామకృష్ణ, జిల్లా ట్రజర్ కంభం పాటి రవి కుమార్, పువ్వాడ పార్థసారథి, ప్రముఖ నాయ వ్యాధి రాయపూడి శ్రీనివాస్ రావు,జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వాసా నాగమణి , మండల సంఘం అధ్యక్షుడు బండారు రవి కుమార్, జిల్లామహిళా విభాగం అధ్యక్షురాలు ఎం లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు

## దీన్-దయాళ్ అంత్యోదయ జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ పై సమీక్ష





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో కేంద్ర ప్రభుత్వం నేషనల్ అర్బన్ లైవ్లీ హుడ్ మిషన్ లో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా విజయవాడలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించేందుకు దీన్-దయాళ్ అంత్యోదయ జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ ( డే ఎన్ యు ఎల్ ఎమ్) డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ యాదవ్, మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్ తేజ్ భరత్, అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ లో. డే ఎన్ యు ఎల్ ఎమ్ కార్యక్రమాల ప్రగతిని మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ ఐఏఎస్ సవివరంగా వివరించారు. దేశం మొత్తంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎప్పుడూ మొదటి స్థానంలో ఉంటుంది, ఎన్నో సామాజిక ఆర్థిక మోడల్ లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెలకొల్పింది,ఎస్ హెచ్ జి ఉద్యమంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో దేశానికి మార్గదర్శకత్వం చేస్తుంది. వల్నరబుల్ కమ్యూనిటీ మరియు గిగ్ వర్కర్ లను సంఘాలను ఏర్పాటులో విజయవాడ ముందుందని తెలిపారు. ఈ సమావేశంలో నేషనల్ అర్బన్ లైవ్ అడ్మిషన్ లో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ లో పైలెట్ ప్రాజెక్టు లో నిర్వహించనున్న లేబర్ చౌక్లు, షెల్టర్ ఫర్ అర్బన్ హోమ్ లెస్, సిటీ లైవ్లీహుడ్ సెంటర్స్, కేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, స్ట్రీట్ వెడ్డింగ్ జోన్, స్ట్రీట్ షెల్టర్, సుయోగ్ సెంటర్ అంశాలపై ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) పి. వెంకటనారాయణ వివరించారు. నేషనల్ అర్బన్ లైవ్లీ హుడ్ మిషన్ లో భాగంగా 323 కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులను ఏర్పాటు చేశారని, అందులో వేస్ట్ వర్కర్లు, కేర్ వర్కర్లు, కన్స్ట్రక్షన్ వర్కర్లు, ట్రాన్స్పోర్ట్ వర్కర్లు, డొమెస్టిక్ వర్కర్లు, గిగ్ వర్కర్స్ లతో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సమావేశంలో వీధి వ్యాపారస్తుల కోసం ఏర్పాటు చేయబోయే స్మార్ట్ సిటీ, స్వయం సహాయ బృందాల మహిళల ఆర్థిక పురోగతిని పెంచేందుకు తృప్తి కాంటీన్, రాపిడో వెహికల్, ఏర్పాటు చేశారని అన్నారు. ఈ సందర్భంగా దీన్-దయాళ్ అంత్యోదయ జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మెప్మాలో డిజిటల్ ఇనిషియేటివ్ లు చాలా బాగున్నాయని, జీవనోపాధి కార్యక్రమాలు తృప్తి కాంటీన్, రాపిడో వెహికల్, స్మార్ట్ స్ట్రీట్, రిటైల్ సెక్టార్ చాలా బలంగా ఉన్నాయని, ఇదే విధంగా కృషిచేసి పట్టణ పేదరిక నిర్మూలనకు కృషిచేయాలని అభిలషించారు. తదుపరి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న మెప్మా కార్యక్రమాలను పరిశీలించారుఈ సమావేశంలో స్టేట్ మిషన్ మేనేజర్లు రంగాచార్యులు, ఎన్ ఎన్ ఆర్ శ్రీనివాస్ మరియు ఇతర మెప్మా మరియు వీఎంసీ యూసీడి సీడీఓలు, టెక్నికల్ ఎక్స్పర్ట్స్, సిబ్బంది మరియు సంఘ మహిళలు ఆర్ పీలు పాల్గొన్నారు.

## గుర్రం వారి గృహప్రవేశం, పంచెల కార్యక్రమాల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి ఆగస్టు 4 వార్తా ప్రభ ప్రతినిధి** కీర్తిశేషులు గుర్రం నరసింహనాయుడు, శ్రీమతి రమణమ్మ దంపతుల కుమారుడు గుర్రం నాగార్జున, శ్రీమతి హరిత దంపతుల గృహప్రవేశం కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని గుర్రం దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన గుర్రం నాగార్జున శ్రీమతి హరిత దంపతుల కుమారులు చిరంజీవి నాగ లోకేష్, నాగ శశాంక్ ల పంచెల కార్యక్రమములో పాల్గొని చిన్నారులను దారపనేని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో దారపనేని కృష్ణ, నూతంగి వెంకటనారాయణ, మేడసాని చెన్నయ్య, శ్రీమతి లక్ష్మి దంపతులు, గుర్రం వారి కుటుంబ సభ్యులు, మేడసాని వారి కుటుంబ సభ్యులు, తక్కెళ్ళ పాటి వారి కుటుంబ సభ్యులు, ఏనుగంటి వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని గుర్రం నాగార్జున, హరిత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పీ ఎస్ అర్ ఇంజనీరింగ్ కళాశాల్లో ఘనంగా విన్స్ మహిళా క్లబ్ ప్రారంభం






**విజయవాడ పశ్చిమ ఆగస్ట్ 4, (వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల్లో కృత్రిమ మేధస్సు %డ% మెషిన్ లెర్నింగ్ (ఏ ఐ ఎమ్ ఎల్ ) విభాగం ఆధ్వర్యంలో విన్స్ మహిళా క్లబ్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. విన్స్ ప్రత్యేకతలువిన్స్ క్లబ్ మహిళల సాధికారత, నాయకత్వం, నైపుణ్యాభివృద్ధి, మెంటారింగ్, నెట్‌వర్కింగ్‌కు వేదికగా నిలుస్తుంది. భవిష్యత్తులో స్పెషల్ టాక్‌లు, శిక్షణా శిబిరాలు, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ కార్యక్రమం సరస్వతి దేవి పూజతో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా ఏ సి పి శ్రీమతి కె. శ్రావంతి రాయ్, మహిళల భద్రత, శక్తివంతమైన డిజిటల్ సాధనాలపై ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. శరవణ కుమార్, సెక్రటరీ చిత్తా అమర సుధీర్, ట్రెజరర్ గ్రంధి పవన్ కుమార్, జాయింట్ సెక్రటరీ కాజా రాఘవయ్య, ఏ ఐ ఎమ్ ఎల్ హెచ్ఒడి వి. నవ్య శ్రీ, , అడ్వైజరీ కమిటీ సభ్యురాలు లక్ష్మి కళ్యాణి గుంటక,తదితరులు పాల్గొన్నారు. వారు విన్స్ క్లబ్ ప్రయాణానికి అభినందనలు తెలిపారు. విన్స్ వెబ్‌సైట్ ప్రారంభం అనంతరంక్లబ్ లోగో ఆవిష్కరణ నిర్వహించారు.

## వీధి వ్యాపారుల సర్వేలో పేర్లు నమోదు చేయించు కోవాలి

**టౌన్ వెండర్స్ కమిటీ సభ్యులు మారుతి పిలుపు**



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 4: (వార్తా ప్రభ ప్రతినిధి)** వీధి వ్యాపారుల సర్వే నగర వ్యాప్తంగా జరుగుతుందని, వీధి వ్యాపారులు ఈ సర్వేలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలని విజయవాడ టౌన్ వెండర్స్ కమిటీ సభ్యులు సిహెచ్ఎల్ వి. మారుతీ రావు పిలుపునిచ్చారు. సోమవారం వన్ టౌన్ లోని 52 డివిజన్లో జరిగిన వీధి వ్యాపారుల సర్వే లో ఆయన పాల్గొన్నారు. సి ఓ బి. స్వాతి నేతృత్వంలో ఆర్పీలు కే. అన్నపూర్ణ, ఎస్. హరిత, డి. వరలక్ష్మి తదితరులు వీధి వ్యాపారుల సర్వేలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మారుతి మాట్లాడుతూ వీధి వ్యాపారుల నమోదు ప్రక్రియ ఈనెల 5వ తేదీతో ముగుస్తుందని చెప్పారు. కావున వీధి వ్యాపారులంతా సర్వేలో తమ పేర్లను వివరాలను నమోదు చేయించుకుని తద్వారా లబ్ధి పొందాలని సూచించారు. అలాగే వీధి వ్యాపారులకు కార్పొరేషన్ పరంగా గుర్తింపు కార్డులు ఇస్తారని, ఆ గుర్తింపు కార్డులు ఉన్న వారే వీధి వ్యాపారాలు చేసుకోవడానికి అర్హులని కమిషనర్ ధ్యానచంద్ర ప్రకటించిన విషయాన్ని తెలియజేశారు. వీధి వ్యాపారుల సర్వేకు వీధి వ్యాపారులు అంతా సహకరించి గుర్తింపు కార్డులు పొందాలని కోరారు.

## పోలీసు విచారణకు హాజరైన వైసీపీ మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్

**నెల్లూరు, ఆగస్టు 4: (వార్తా ప్రభ ప్రతినిధి):** కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశారు అని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పై కోవూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది, దీంతో కోవూరు పోలీసులు అనిల్ కుమార్ యాదవ్ ను పోలీసు విచారణకు హాజరుకావాలని నోటీసులపంపారు,

# ఎడిటోరియల్

## ఎన్డీయేలో బాబు కీలకం అవుతున్నారా ?

జాతీయ స్థాయి రాజకీయాల్లో చంద్రబాబు ఇప్పటికి ముప్పయ్యేళ్ళ క్రితమే కీలకంగా మారారు. అది 1996. అప్పట్లో దేశంలో లోక్ సభకు ఎన్నికలు జరిగితే ఉమ్మడి ఏపీలో పాతిక కంటే ఎక్కువ ఎంపీ సీట్లు తెచ్చుకున్న చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ బీజేపీని అధికారంలోకి రానీయకుండా అలాగే కాంగ్రెస్ ని కట్టడి చేస్తూ ప్రాంతీయ పార్టీలతో తటస్థ పార్టీలతో యునైటెడ్ ఫ్రంట్ కట్టింది. అలా బాబు కేవలం నాలుగున్నర పదుల వయసులోనే జాతీయ రాజకీయాల్లో కొత్త రాజకీయ ఆల్టర్నేషన్ ని ఏర్పాటు చేసి తన రాజకీయ పటిమను చాటుకున్నారు. మరో వైపు చూస్తే వాజ్ పేయ్ ఒక్క ఓటుతో ఓటమి పాలు అయ్యారు. ఆ తరువాత 1999లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో తెలుగుదేశం జత కలిసింది. అలా కేంద్రంలో బీజేపీతో కలసి ఎన్డీఏయే ప్రభుత్వం సుస్థిరంగా ఏర్పాటు అయ్యేందుకు బాబు నిర్వహించిన పాత్ర కూడా గొప్పది అని అంతా గుర్తు చేసుకుంటారు. అలా దాదాపుగా అయిదేళ్ళ పాటు వాజ్ పేయి ప్రధానిగా దేశ రాజకీయాల్లో కొనసాగడానికి టీడీపీ ఇచ్చిన మద్దతు కీలకంగా మారింది. అదే విధంగా చూస్తే కనుక 2014లో దేశ రాజకీయాలు మారుతున్న నేపథ్యం ఉంది. రెండుసార్లు కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీయే మీద అసంతృప్తి ఉంది. జాతీయ రాజకీయాల్లోకి నరేంద్ర మోడీ అపుడే వచ్చారు. ఈ సమయంలో టీడీపీ బీజేపీ పొత్తు ఉమ్మడి ఏపీతో పాటు జాతీయ స్థాయిలోనూ ఒక పాజిటివ్ వైబ్రేషన్ క్రియేట్ చేసింది. అలా మోడీ బాబు జోడీ అన్న ప్రచారమూ పాపులర్ అయింది. ఇక 2024 ఎన్నికల్లో మరోసారి మోడీ బాబు జోడీ రిపీట్ అయి ఘన విజయాన్ని అందుకుంది. కేంద్రంలో మోడీ మూడోసారి ప్రధాని కావడానికి ఏపీ నుంచి టీడీపీ ఎంపీలే కీలకంగా మారారు. బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ కి సరిపడా సీట్లు లేకపోవడంతో జాతీయ స్థాయిలో చంద్రబాబు అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఎన్డీయేలో చూసుకుంటే ఆయన చోదక శక్తిగా మారారు అని అంటున్నారు. ఇటీవల ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ సంచలన వ్యాఖ్యలే చేశారు. 75 ఏళ్ల వయసు నిండిన వారు రాజకీయాల నుంచి హుందాగా తప్పుకుంటే మేలు అని ఆయన సూచించారు. దాంతో మోడీ మీదనే ఈ వ్యాఖ్యలు అని అంతా చర్చించుకున్నారు. ఎందుకుంటే మోడీయే మరో నెలలో 75 ఏళ్ళు పూర్తి చేసుకోబోతున్నారు. అయితే మోడీని తప్పిస్తే కనుక ఆర్ఎస్ఎస్ మదిలో ప్రధాని పీఠం అధిరోహించే వారు ఎవరు ఉన్నారు అన్న చర్చ ఒక వైపు సాగుతూనే ఉంది. చాలా పేర్లు సంఘ్ దృష్టిలో ఉన్నాయని అంటున్నారు. అందులో చూస్తే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి చాన్స్ రావచ్చు అన్నది కూడా ఉంది. ఆయన సంఘ్ కి అతి సన్నిహితుడు అని చెబుతారు. ఇక ఆయన నాగపూర్ కి అతి సమీపంలో ఉంటారని అంటారు. దాంతో నితిన్ గడ్కరీ ఏపీలో తాజా పర్యటాలో చంద్రబాబుతో మెలిగిన తీరు కానీ బాబుని ఆకాశాన్ని ఎత్తేసిన వైనం కానీ చూసిన వారు ఎన్డీయేలో బాబు కీలకం అవుతున్నారు అని అంటున్నారు. ఎండీయేలో బీజేపీకి పూర్తి మెజారిటీ లేని సందర్భంలో ఒకవేళ మోడీని కనుక పక్కకు పెట్టాలని సంఘ్ అనుకున్నా లేక మోడీ తానే తప్పుకున్నా కూడా ఆయన వారసుడి విషయంలో ఓటేయాల్సింది మిత్రులే అని అంటున్నారు. అటు చంద్రబాబు ఇటు నితీష్ కుమార్ ఆ పాత్ర పోషిస్తారు అని చెబుతున్నారు. అందునా రాజకీయ వ్యూహాలలో ఆరితేరిన చంద్రబాబు ఎన్డీయేలో మరింతగా కీలకం అవుతారని అంటున్నారు. నిజానికి చూస్తే జాతీయ రాజకీయాల మీద బాబు ఆసక్తి చూపించడం లేదు. మోడీయే మరో నాలుగేళ్ళ పాటు కొనసాగాలని కూడా టీడీపీ కోరుకుంటోంది అని అంటున్నారు. అయితే అనూహ్యమైన పరిస్థితులు ఏర్పడితే మాత్రం బాబు పాత్రనే చాలా ప్రాధాన్యత సంతరించుకుంటుందని అంటున్నారు. ఇక బీజేపీలో ప్రధాని రేసులో ఉన్న నాయకులు అంతా బాబుతో సాన్నిహిత్యం నెరిపేందుకు ఉత్సాహం చూపించడం వెనక కూడా చాలా విషయాలు ఉన్నయని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## తిరుమల..శ్రీవారిని దర్శించుకున్న పలువురు సినీ ప్రముఖులు..

**తిరుమల. ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్.,ఒడిశా గవర్నర్ కంభంపాటి హరి బాబు.,మినిస్టర్ కొలుసు పార్ధసారథి లు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు.

## సజ్జనుల చెలిమి కలిమి




సజ్జనుల సాన్నిహిత్యము
చేకూర్చును పలు మేలులు
వారితో సల్లాపము
మానసిక ఉల్లాసము
మంచోళ్ళతో సతతము
కల్గియుండాలోయ్ స్నేహము
లేకపోతే మాత్రము
అపారమైన నష్టము
వెదికి వెదికి వారితో
పెట్టుకోవాలి పొత్తు
అవుతుంది ఖచ్చితంగా
బంగారం భవిష్యత్తు
భువిలో మహోపకారులు
బహు ఆదర్శమూర్తులు
సజ్జనుల మార్గంలో
జాలువారును శుభములు

**గద్వాల సోమన్న,**
9966414580

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత కావాలి



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్నేహితులదినోత్సవాన్ని పురస్కరించుకుని హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వన్ టౌన్ లోని గాంధీజీ నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మల్లిఖార్జునరెడ్డి మాట్లాడుతూ భూమిలో నీటి నిల్వలు తగ్గిపోవడానికి ప్రధాన కారణం వర్షపాతానికి ఉపయయోగపడే చెట్లు తగ్గిపోవడమేనని,నగరీకరణ పెరుగుతున్న ఈరోజుల్లో చెట్లు పెంచేందుకు అవకాశాలు తగ్గిపోతున్నాయని దానివల్ల భూతాపం పెరిగిపోతోందని, ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని హరివిల్లు ఫౌండేషన్ వారు తమ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం తమకెంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.శశికాంత్ మాట్లాడుతూ ఈ స్నేహితుల దినోత్సవం రోజున ప్రకృతితో స్నేహం చేసి పచ్చదనాన్ని పెంచాలనే ఉద్దేశంతో ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని, ఈరోజు తాము నాటిన మొక్కలు భావితరానికి నీడనిచ్చే చెట్లుగా ఎదిగితే తమ సంకల్పం నెరవేరినట్టే భావిస్తామని, ప్రతిఒక్కరూ బాధ్యతగా అవకాశం ఉన్నంతవరకు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేసి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శరత్ కుమార్, ఉపాధ్యక్షులు ఎస్.కె.మొహమ్మద్ రఫీ, ఫౌండేషన్ సీనియర్ సభ్యులు ఎం.బాలసూర్యనారాయణ, శ్రీమతి.శ్రీదేవి, మన్నే రామకృష్ణ, కె.శ్రీనివాసరావు, జి.ఎన్.బి.అప్పలరాజు, కొమెర రాజు, శ్రీమతి.శోభారాణి, ఎం.వి.సతీష్ కుమార్, సమీర్, పైలా సతీష్ ,పూర్వ విద్యార్థులు ఎ.డి.ఆర్.ప్రసాద్, మహబూబ్ ఖాన్, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మక ను వెలుగులో కి తెచ్చేదే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్





**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 4:(వార్తా ప్రభ ప్రతినిధి)**యువతరం సృజనాత్మకతను వినియోగంలోకి తెచ్చి, అద్భుతమైన స్టార్టప్ లు ప్రారంభించడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ అంశాలు ఉత్తమ మార్గాలని ప్రముఖ టెక్ నిపుణురాలు, ఎస్.ఆర్.ఎం. యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లిపిస్మిత పాణిగ్రాహి అన్నారు. కెబిఎన్ కళాశాల పి.జి కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యాన సోమవారం 'ఏఐ అండ్ ఎంఎల్ అప్లికేషన్స్' అనే అంశంపై ప్రసంగ సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న లిపిస్మిత మాట్లాడుతూ ఏఐ అండ్ ఎంఎల్ అప్లికేషన్స్ వినియోగం ద్వారా వాస్తవ సమస్యలకు డేటా ఆధారిత పరిష్కారాలు కనుగొనగల సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఆటోమేషన్, ఎడ్యుటెక్, హెల్త్‌కేర్, ఫిన్‌టెక్ వంటి రంగాల్లో కొత్త ప్రాజెక్టులు చేయటం సులభంగా సాధ్యమవుతుందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రీసెర్చ్ అవకాశాలు పొందటం సాధ్యమవుతుందన్నారు. ఐటీ, డేటా సైన్స్, రోబోటిక్స్, ఆటోమేషన్, హెల్త్‌కేర్ వంటి విభాగాల్లో అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ నూతన యాప్ లు, రోబోట్స్, చాట్ బోట్స్, ఆటోమేటెడ్ సిస్టమ్స్ రూపకల్పనలో కృత్రిమ మేథ అనువర్తనాలు అత్యధికంగా ఉంటాయన్నారు. విద్యార్థులు అధునాతన సాంకేతిక విధానాల పట్ల పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకోవాలని, తద్వారా కెరీర్ లో ఉన్నతస్థానాలు పొందటం సాధ్యమవుతుందన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, పి.జి డెరెక్టర్ డాక్టర్ వెంకటేశ్, విభాగాధిపతి డాక్టర్ వి.టి.రామ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం ప్రాంగణంలో పలు దేవుళ్ళ ప్రతిష్ఠలు

**రా.. రమ్మని..ఇంటింటికీ తిరిగి శుభ ఆహ్వాన పత్రికలు పంపిణీ చేసిన పుణ్యస్త్రీలు**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జీ కి తూర్పువైపునున్న శ్రీదేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం ప్రాంగణంలో ఉపాలయాల నిర్మాణానికి రంగం సిద్ధమైంది. దానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను పుణ్యస్త్రీలు ఇంటింటికీ తిరిగి రా.. రమ్మంటూ... పంపిణీ చేస్తున్నారు. ఈ నెల 7 తేదీ నుండి 9 తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్న ఈ దేవుళ్ళ ప్రతిష్ట కార్యక్రమంలో శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట జరుగుతుంది. అలాగే శ్రీ మహా వారాహి దేవి,శ్రీ రాజ్య శ్యామలా దేవి, మృత్యుంజయ, శ్రీదేవి కరుమారి అమ్మ,ఆదిత్యాది నవగ్రహ, కాలభైరవ, గరుడస్వామి వార్ల ప్రతిష్ట మహోత్సవం జరుగనుంది. ఈ కార్యక్రమాల సమగ్ర వివరాలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి ఆలయం ప్రతినిధులుగా యాళ్ళ ప్రశాంతి, యాళ్ల నాగమణి, పిల్లలమర్రి చంద్రకళ, యాళ్ళ నాగమణి తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ యనమండ్ర శశాంక్ సాయి కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఈ విగ్రహాల ప్రతిష్ఠ జరగనుందని శ్రీదేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు (స్వామి) తెలిపారు.

# విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఔదార్యం

**ఉన్నత విద్యకు రూ 20 వేల ఆర్థిక సాయం.**




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతిభ కలిగి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఎందరో పేద విద్యార్థులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి తన సుజనా ఫౌండేషన్ ద్వారా సహాయ, సహకారాలు అందిస్తున్నారు. పీజీ చదువుతున్న విద్యార్థికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆర్థిక సాయం అందించారు. విజయవాడ ,చిట్టినగర్ కు చెందిన షేక్ గౌసియా బీటెక్ పూర్తి చేసి ఉన్నత చదువుల నిమిత్తం దుబాయ్ వెళ్లాలని నిశ్చయించుకుంది.. తన కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా చదువు మధ్యలోనే ఆపవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని స్థానిక కూటమి నేతలు ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్లారు. సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ సోమవారం గౌసియాను భవానీపురంలోని ఎన్డీఏ కార్యాలయానికి పిలిపించారు. తన కుటుంబ పరిస్థితిని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సుజనా ఫౌండేషన్ ద్వారా రూ 20 వేలను ఆర్థిక సాయం అందించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి అండగా ఉంటారని ఆయన భరోసానిచ్చారు. అండగా నిలిచిన ఎమ్మెల్యే సుజనా కు విద్యార్థిని షేక్ గౌసియా ధన్యవాదములు తెలిపింది.

# రైతు సంక్షేమమే ధ్యేయం......

**మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే వెంకట దుర్గ ప్రసాదు.**




**మచిలీపట్నం ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే వెంకట దుర్గ ప్రసాద్ నాని పేర్కొన్నారు. మచిలీపట్నం శాసనసభ్యులు, రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు మాన్యులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు సోమవారం ఉదయం మచిలీపట్నం మండలంలోని గోకవరం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 750 క్వింటాళ్ల నాణ్యమైన వసిష్ట వేరుశనగ విత్తనాలను 12 గ్రామాల రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఒక్కొక్క రైతుకు 60 కిలోల చొప్పున విత్తనాలు ఇవ్వగా, మొత్తం 2500 బస్తాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వారికి కావలసిన విత్తనాలను ఉచితంగాను, సబ్సిడీ ధరలకు సరఫరా చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. పంటల సాగు కోసం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ద్వారా పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. వ్యవసాయ సంయుక్త సంస్థలకు మనోహర్ మాట్లాడుతూ ఈ విత్తనాల పంపిణీ ద్వారా రైతులకు అధిక దిగుబడులు పొందే అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు మనోహర్ , వ్యవసాయ సంచాలకురాలు రామదేవి , వ్యవసాయ అధికారులు రామ్‌కుమార్,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపిచంద్ , మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, స్థానిక నాయకులు లంకె శేషగిరి అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజును సత్కరించిన టిడిపి ఎంపీలు

**శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఢిల్లీ పర్యటనలో వున్న గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు సోమవారం పార్లమెంట్ లోని టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయంకు విచ్చేశారు. ఈసందర్భంగా టిడిపి ఎంపీలు గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు కు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. గోవా గవర్నర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన గవర్నర్ అశోక్ గజపతి రాజుకు ఎంపీ కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విమానాయన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, ఎంపీలు లావు శ్రీ కృష్ణ దేవరాయులు, హరీష్ మాధూర్, ఎం. శ్రీ భరత్, కలిశెట్టి అప్పలనాయుడు, దగ్గుమళ్ల ప్రసాదరావు, రాజ్యసభ ఎంపీ బీద మస్తాన్ రావు పాల్గొన్నారు.

## జక్కంపూడి కాలనీ 219 వ,నెంబర్ అంగన్ వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహణ




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వం పాఠశాలలు అంగన్ వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం జక్కంపూడి కాలనీలో ఘనంగా నిర్వహించారు. కాలనీలో 219 లో ఉన్న అంగన్వాడీ టీచర్ అనురాధ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు జరిపించారు. అక్కడికి వచ్చిన బాలింతలకు గర్భిణీ స్త్రీలకు ఆ ప్రోగ్రాము ప్రాముఖ్యతను తెలియజేశారు. చిన్నారులకు తల్లిపాలు తాగించడంలో చేకూరే ప్రయోజనాల గురించి వివరించారు. చిన్నారుల్లో ఇమ్యూనిటి ఫవర్ పెరగడానికి ప్రకృతిలో తల్లిపాలకు మించిన ఔషదం లేదని తల్లి పాలు తాగే ప్రతి ఒక్కరూ ఎంతో ఆరోగ్యంగా పెరుగుతారని వక్తలు వివరించారు. ప్రోగ్రాంకి విజయవాడ రూరల్ కమిటీ ఆర్గనైజర్ ఆఫ్ ఐ ఎల్ పి ప్రాజెక్ట్ ఇన్ ప్రజా ప్రగతి ట్రస్ట్ నుండి ఎన్ కల్పన పాల్గొన్నారు. అలాగే పి పి టీ చైల్డ్ ఫౌండ్ కంమ్యూనిటీ మొబలైజర్ అనూష తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రసాద్ సార్ కు ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే ఉగ్ర, మాజీ ఏఎంసి దారపనేని



**కనిగిరి ఆగస్టు 4 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ శాసనసభ్యులు దివంగత ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య సలహాదారు, విశ్రాంత ఎండివో చీమలమర్రి ప్రసాద్ రావు (84) భౌతికాయానికి సోమవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నీతి నిజాయితీకి మారుపేరైన కీర్తిశేషులు పెద్దాయన ఇరిగినేని తిరుపతి నాయుడుకు ముఖ్య అనుచరులుగా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి ప్రసాద్ సార్ సపరిచితులని ప్రసాద్ సార్ సేవలు నియోజకవర్గంలోని ప్రజలందరికీ చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ముక్కు కాశిరెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వాసవి సముదాయక సత్రాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు,జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, కౌన్సిలర్ దేవకి రాజీవ్, మాజీ ఎంపీటీసీ షేక్ డిష్ జిలాని, మాజీ కౌన్సిలర్ ఫయాజ్, సయ్యద్ నాయబ్ రసూల్, సిపిఐ రవి, హజరత్ అలీ, భూతల పల్లి కొండారెడ్డి, చెక్ పోస్ట్ ఫిరోజ్, జిలాని, రవి, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవు.



**మచిలీపట్నం ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డ్రోన్ కెమెరాతో నిఘాను మరింత పటిష్టం చేసి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, ఆకతాయిలు వేధింపులకు పాల్పడిన చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించిన ఉపేక్షించేది లేదని హెచ్చరికలు జారీ చేస్తున్నారు కృష్ణా జిల్లా పోలీసులు. అందులో భాగంగా సోమవారం చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ రెడ్ పిచ్ ఏరియా నందు 6 మంది వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడాన్ని డ్రోన్ కెమెరాతో గమనించి, స్థానిక పోలీసులు వారి వద్దకు వెళ్లి వారిని అదుపులోనికి తీసుకొని వారిపై కేసు నమోదు చేశారు.

# త్రిసభ్య కమిటీ సభ్యులు రైతులకు పారదర్శకంగా సేవలు అందించండి-ఎమ్మెల్యే కృష్ణప్రసాదు





**మైలవరం,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ సభ్యులు రైతులకు పారదర్శకంగా సేవలు అందించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు.మండల పరిధిలోని మొరుసు మిల్లి పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి మైల వరం శాసనసభ్యులు వసంత సోమవారం విచ్చేశారు.త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్ గా కిలారు సత్యనారాయణ, సభ్యులుగా నీలపాల వెంకటే శ్వరరావు, సగ్గుర్తి శ్యాంబాబు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన త్రిసభ్య కమిటీ సభ్యుల ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్రిసభ్య కమిటీ సభ్యులు రైతులకు రైతులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉండాల న్నారు.ప్రభుత్వ లక్ష్యాల మేరకు రైతుల అభ్యున్నతి ప్రధాన ధ్యేయంగా కృషి చేయాలన్నారు.సొసైటీని ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలకు తోడు సొసైటీ ద్వారా రైతుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కమిటీ సభ్యులకు సూచించారు.'పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ' కింద రైతులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే పెట్టుబడి సాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల 5న వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర యాప్) పై అవగాహన ర్యాలీలను నిర్వహించాలి :జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ

**విజయవాడ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** ప్రతినెల 5వ తేదీన అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్) పై అవగాహన ర్యాలీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశం మందిరంలో సోమవారం డిజిటల్ సేవలలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్) ప్రజల చేతిలో ప్రభుత్వం అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకురావడం జరిగిందని, దీనిలో భాగంగా 26 శాఖలకు చెందిన 530 కు పైగా సేవలు ప్రతి పౌరునికి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. మనమిత్ర వాట్సాప్ 95523 00009 అనే నంబర్ పై అవగాహన కల్పించాలన్నారు. మనమిత్ర - వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ ఈ నెల 5వ తేదీ మంగళవారం నుండి ప్రతి నెల 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ర్యాలీలను నిర్వహించాలని, ఒకవేళ ఆరోజు సెలవు రోజైతే మరుసటి రోజు నిర్వహించాలన్నారు. అవగాహన ర్యాలీలలో విఆర్వోలు, విలేజ్ సర్వే అసిస్టెంట్లు, వార్డు రెవెన్యూ సెక్రటరీలు పాల్గొనాలని, అలాగే



అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, ఫిషరీస్ అసిస్టెంట్లు వార్డ్ హెల్త్ సెక్రటరీలు, ఏఎన్ఎంలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించాలని, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రతినెల 5వ తేదీ నిర్వహించే ర్యాలీలపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశా ఆదేశించారు. పోస్టర్ విడుదల కార్యక్రమములో గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి జ్యోతి, డిఆర్ డిఎ పిడి. ఏఎన్వి నాంచారరావు, ఉన్నారు.

# పర్యాటకం ఒక ప్రేరణగా మారింది, విద్యార్థులు తమ రాష్ట్రం గురించి తెలుసుకున్నారు

● రాష్ట్రవ్యాప్తంగా జరిగిన 'బుజో-జానో ఫిర్ దేఖో, అప్నా ప్రదేశ్' క్విజ్ పోటీ

● 8163 పాఠశాలల నుండి 24 వేలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు



**భోపాల్,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** మధ్యప్రదేశ్ పర్యాటక బోర్డు జిల్లా స్థాయిలో "బుజో-జానో ఫిర్ దేఖో, అప్నా ప్రదేశ్" అనే వార్షిక క్విజ్ పోటీ యొక్క మొదటి దశను నిర్వహించింది. 8163 పాఠశాలల నుండి 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు 24 వేలకు పైగా విద్యార్థులు పోటీ యొక్క ఏడవ ఎడిషన్లో పాల్గొన్నారు. ప్రతి జిల్లాలో రాత పరీక్ష నుండి ఎంపిక చేయబడిన 6 జట్లు మల్టీ-మీడియా రౌండ్లో పాల్గొన్నాయి. ఇందులో, ప్రతి జిల్లా నుండి విజేత జట్టు రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటుంది. ఈ పోటీని విజయవంతం చేయడానికి, పర్యాటక శాఖ, జిల్లా పరిపాలన, జిల్లా పురావస్తు శాస్త్రం, పర్యాటక మరియు సంస్కృతి మండలి మరియు పాఠశాల విద్యా శాఖ సహకారం తీసుకుంటున్నారు. మధ్యప్రదేశ్ పర్యాటక బోర్డు ప్రధాన కార్యదర్శి మరియు పర్యాటక, సాంస్కృతిక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శివ శేఖర్ శుక్లా మాట్లాడుతూ, మధ్యప్రదేశ్ యొక్క గొప్ప సాంస్కృతిక, చారిత్రక మరియు సహజ వారసత్వాన్ని కాపాడుకోవడానికి మరియు పెంపొందించడానికి కొత్త తరాన్ని ప్రేరేపించడం మా ప్రాధాన్యత అని అన్నారు. 'బుఝో, జానో ఫిర్ దేఖో - అప్నా ప్రదేశ్' వంటి పోటీలు విద్యార్థులలో జ్ఞానాన్ని పెంపొందించే మాధ్యమంగా మారడమే కాకుండా, వారి రాష్ట్రం పట్ల గర్వం మరియు అనుబంధాన్ని కూడా పెంపొందిస్తాయి. ఈ కార్యక్రమం వారి వ్యక్తిత్వం మరియు అవగాహనకు కొత్త దిశానిర్దేశం చేస్తుందని ఆశిస్తున్నాము. రాష్ట్ర స్థాయి పోటీలో అడిగే ప్రశ్నలు పర్యాటకంతో పాటు మధ్యప్రదేశ్ కళ, సంస్కృతి మరియు చరిత్రకు సంబంధించినవిగా ఉంటాయని, తద్వారా విద్యార్థులు మధ్యప్రదేశ్ యొక్క అద్భుతమైన సంస్కృతి, చరిత్ర మరియు వారసత్వాన్ని కూడా తెలుసుకోవచ్చని ప్రిన్సిపల్ కార్యదర్శి శుక్లా అన్నారు. పర్యాటక క్విజ్ పోటీని తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి సూచనలు ఇవ్వబడ్డాయి.

# తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం-జి.శ్రీనివాస రెడ్డి

● యల్.బి.ఆర్.సి.ఇ లో మొదటి సంవత్సర విద్యార్థులకు తరగతులు ప్రారంభం









**మైలవరం,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం పట్టణంలోని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బీ.టెక్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు పొందిన నూతన విద్యార్థిని, విధ్యార్థులకు తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సోమవారం శ్రీనివాస రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ మైలవరం మరియు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థిని ,విద్యార్థులకు విద్యను విస్తరించాలని తమ కళాశాలను స్థాపించామన్నారు.విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఒక్కరు టైమ్ మెయిటైన్ చేస్తూ కష్టపడి చదివితే వారి గోల్ ని సాధించగలరని తెలిపారు. కళాశాల కో -ఫౌండర్ అండ్ హానరరీ చైర్మన్ లకి రెడ్డి జయ ప్రకాష్ రెడ్డి ఆన్ లైన్ లో మాట్లాడుతూ విద్యార్థి దశలో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లితండ్రులను, గురువులను గౌరవిస్తూ విద్యతో పాటు వినయాన్ని అలవరచుకొని తద్వారా త్వరితగతిన ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని తెలిపారు.కళాశాల చైర్మన్ లకి రెడ్డి ప్రసాద్ రెడ్డి ఆన్ లైన్ లో పాల్గొని తల్లి దండ్రులను, విద్యార్థుల ను ఉద్దేశించి కళాశాలలో సదుపాయాలు ముఖ్యం అని విద్యార్థులకు ఎ బ్రాంచి లో ఐనా తమ కళాశాల నందు ప్లేస్ మెంట్ సదుపాయం కలదని, తమ కళాశాలను ఎంపిక చేసుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని, మరియు కళాశాలలో లాబ్స్,డిజిటల్ లైబ్రరీ, ప్రతిభ కలిగిన అధ్యాపకులచే బోధన, Wi Fi సౌకర్యం, ర్యాగింగ్ ఫ్రీ మరియు ఇతర మౌలిఖ సదుపాయాలను వినియోగించు కొని విధ్యార్థులు ఉన్నత స్థితి కి చేరుకోవాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే అన్ని రంగాలలో ముందుండాలని, తద్వారా సృజనాత్మక శక్తీ ని పెంపొందించుకోవా లని తెలిపారు.అనంతరం లకిరెడ్డి ప్రసాద రెడ్డి తల్లి లకిరెడ్డి సరస్వతీ పేరున కళాశాల మొత్తం మీద టాపర్ గా నిలిచిన విద్యార్థిని కి రూ. 25,000 లు మరియు ప్రతి విభాగంలో మొదటి స్థానంలో ఉత్తీర్ణులైన 101 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున చెక్కును జి.శ్రీనివాస రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు తో కలిసి అందచేసారు. ఈ కార్యక్రమంలో యల్.బి.ఆర్.సి.టి ట్రస్టీ గోగులమూడి సాంబశివా రెడ్డి , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి ,డీన్స్, వివిధ విభాగాల విభాగాధిపతులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# కాకాని వెంకట రత్నం జయంతి సందర్భంగా.... గ్రంథాలయానికి విద్యార్థుల కొరకు సభ్యత్వం బహుకరణ





**విజయవాడ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** స్థానిక గవర్నర్ పేట, విజయవాడ నందు గల ఠాగూర్ స్మారక గ్రంథాలయం లో స్వర్గీయ శ్రీ కాకాని వెంకటరత్నం 125వ జయంతి సందర్భంగా వారి మనవడు కాకాని తరుణ్ తాత యొక్క విశిష్ట సేవలు వాటి గుర్తుగా ఠాగూర్ గ్రంథాలయంకి ఏ.పి.ఎస్.ఆర్.ఎం. పాఠశాల లోని 100 మంది విద్యార్థులకు శాశ్వత సభ్యత్వం బహుకరించారు. ఆయన మాట్లాడుతూ విద్యతో పేద విద్యార్థులకు ఎంతో సేవ చేయొచ్చు అని. ఆ విదంగా , నలుగురికి సహాయం చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ గ్రంథాలయానికి విద్యార్థులు వచ్చి చదువుకొనుటకు విద్యార్థుల కొరకు సభ్యత్వం ఇప్పించడం సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు అందరూ కూడా ఉన్నత స్థాయికి చేరటానికి గ్రంథాలయ సంస్థ మరియు సిబ్బంది ఎంతో కృషి చేయుచున్నారని దానిని మీరు అందరూ సద్వినియోగ పరచుకొని ఉన్నత స్థానాలు అందుకోవాలని కోరారు. స్వర్గీయ కాకాని వెంకటరత్నం జయంతి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. స్వర్గీయ వెంకటరత్నం పేరుతో ఉన్నటువంటి గ్రంథాలయం ఎంతోమందికి ఉపయోగపడుతున్నందుకు పుట్టినరోజు కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఠాగూర్ గ్రంథాలయం సిబ్బంది మరియు అధికారులు నిస్వార్థంగా సేవ చేస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని తెలియజేశారు. కాకాని తరుణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు ఠాగూర్ గ్రంథాల అధికారిని కే.రమాదేవి తెలియజేశారు.పుస్తక పఠనం ప్రోత్సహించటం కోసం గవర్నమెంట్ విద్యార్థులకు మనిషికి 50 రూపాయల చొప్పున 100 మందికి శాశ్వత సభ్యత్వం తరుణ్ ఇప్పించడం జరిగినది. దీనివల్ల విద్యార్థులు పుస్తకాలను ఇంటికి తీసుకెళ్లి చదువుకుని మరలా తీసుకొచ్చే అవకాశం కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన బ్యాండ్ కళాకారుడి కుమారుడు



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన బ్యాండ్ కళాకారుడు పోరళ్ల పూర్ణ కుమారుడు గోపీచంద్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఎ.పి.ఎస్. పి. కానిస్టేబుల్ గా విజయం సాధించాడు. పెనుగంచిప్రోలు గ్రామం లో ఒక నిరుపేద బీసీ ( కుమ్మరి ) కుటుంబం లో పుట్టిన వ్యక్తి పోలీస్ ఉద్యోగం రావడం చాలా సంతోషం అని గ్రామ పెద్దలు స్నేహితులు గోపి చంద్ కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# మండలి వెంకటకృష్ణారావుకి ఘన నివాళి

● మండలి వెంకట్రామ చేతుల మీదుగా నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ ● చంద్రరావు ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యువనేత మండలి వెంకట్రామ్



**కోడూరు,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** దివిసీమ గాంధీ, మాజీ మంత్రివర్యులు మండలి వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా కోడూరు మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో మండలి వెంకటకృష్ణారావు చిత్రపటానికి నియోజకవర్గ యువ నేత, మండలి వెంకటకృష్ణారావు మనవడు మండలి వెంకట్రామ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.మాజీ కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు,మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరేగంగయ్య,అద్దంకి పాండురంగారావు, గొర్రెపర్తి శ్రీనివాసరావు,కోట రాంబాబు, తోట సోమశేఖర రావు,పూత బోయన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, తోట అశోక్, తాండు గంగాధర్ తోపాటు పలువురు వెంకటకృష్ణారావు అభిమానులు పాల్గొన్నారు.

# కొండలమ్మకు మండలి వెంకట్రాం ఘన నివాళి



**కోడూరు, ఆగష్టు 4 (వార్తాప్రభ) :** పిడుగుపాటుకు గురై కోడూరు మండలం ఇరాలి గ్రామానికి చెందిన గంజాల కొండలమ్మ ఆదివారం మృతి చెందింది. సోమవారం నియోజకవర్గ జనసేన యువ నాయకులు మండలి వెంకట్రాం కొండలమ్మ మృతదేహాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి మట్టి ఖర్చులకు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిసి చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు, అద్దంకి పాండురంగారావు, గంజాల సుందర్రావు స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి - ఎస్ఐ సత్యనారాయణ




**తిరువూరు,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వారందరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి ముఖ్యంగా వాహనాలకు సంబంధించిన అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలి ట్రాఫిక్ రూల్స్ పాటించాలి వన్ వే లో ఎదురుగా వెళితే చట్ట పరమైన చర్యలు తప్పవు మెయిన్ రోడ్ల వ్యాపారం నిర్వహించే వ్యాపారస్తులు వాహనాలను షాపుల ముందు పార్కింగ్ తెలియకుండా చర్యలు తీసుకోవాలి ట్రాఫిక్ రూల్స్ కి ఎవరైనా విరుద్ధంగా ప్రవర్తిస్తే అట్టివారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సత్యనారాయణ హెచ్చరించారు ట్రైనింగ్ ఎస్సై భాగ్యలక్ష్మి పాల్గొన్నారు

# టిడిపి నాయకులు చింతల గురవయ్య మృతి

- కన్నీటి తో ఘన నివాళులర్పించిన టిడిపి శ్రేణులు



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 4 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బీసీ సంఘం నాయకులు చింతల గురవయ్య (75) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. వారి మృతి పట్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ,ఆలయ మాజీ చైర్మన్లుకర్ల వెంకటనారాయణ,నూతల పాటి చెన్న కేశవరావు, మాజీ ఎంపిపి వేగినేటి గోపాల కృష్ణ మూర్తి, మాజీ జెడ్ పి టీ సి. గజ్జి కృష్ణ మూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొత్త పల్లి సతీష్ కుమార్,మాజీ అధ్యక్షులు నల్లపునేని కొండ, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మహమ్మద్ అజాద్, బీసీ సెల్ నాయకులు పెనుగొండ రామారావు మరియు పలువురు తెలుగుదేశం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# దేవాంగ జాతి ప్రయోజనాల కోసం ఉద్యమిద్దాం

● రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు. ● పోలవరం గ్రామంలో దేవాంగ ఆత్మీయ సమావేశం

**పెడన,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలంలోని పోలవరం గ్రామంలో దేవాంగ కళ్యాణమండపం నందు దేవాంగ కుల బాంధవుల ఆత్మీయ సమావేశం ఆదివారం సాయంత్రం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశైల నిత్య అన్నదాన దేవాంగ సత్రం తిరుపతి నిత్య అన్నదాన దేవాంగ సత్రాల అధ్యక్షులు బొమ్మనా బ్రదర్స్ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పెద్దలు బొమ్మన దుర్గాప్రసాద రావు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు పెడన మున్సిపల్ మాజీ చైర్మన్ బండారు ఆనంద్ ప్రసాద్ దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రస్తుత అధ్యక్షులు నక్కిన చిన వెంకట రాయుడు ప్రధాన కార్యదర్శి శ్రీ మాడిశెట్టి శివ శంకరయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేవాంగ కుల జాతి ఉనికి కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని అవసరమైతే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేవాంగ కులస్తులు రాజకీయంగా రాణించేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని రాజకీయంగా రాణించాలంటే ఐకమత్యం చాలా అవసరమని తెలిపారు.



ఈ సందర్భంగా దేవాంగ కులదైవం శ్రీమత్ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఫోటోతో కూడిన జై దేవాంగ అనే స్టిక్కర్ ను పెద్దలు ఆవిష్కరించారు. అనంతరం మంగళగిరిలో స్థిరపడిన పెడన వాస్తవ్యులు కోసనం కోట శ్యామలరావు మాస్టారు గత నెలలో న్యూఢిల్లీలో గౌరవ డాక్టరేట్ ఇటీవల విద్యా వాచస్పతి బిరుదు ప్రధానం నేపథ్యంలో ఆయనను దేవాంగ సంఘ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి కొండపల్లి పరమేశ్వర రావు దేవాంగ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు పులి రామచంద్ర దేవాంగ అర్చక,పండిత పురోహిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా రామారావు దేవాంగ మీడియా విభాగం రాష్ట్ర అధ్యక్షులు మడా రాము పశ్చిమ గోదావరి జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వట్టం గణేష్ నరసాపురం దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అల్లంకి నాగేశ్వర రావు మంగళగిరి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు బల్ల వెంకట రమణ దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాస కుమార్ పోలవరం సర్పంచ్ నక్కిన నాగరాజు పోలవరం మాజీ సర్పంచ్ మరియు దేవాంగ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కరుపర్తి రత్నం దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పడవల మోహన త్రినాథ్ పెడన దేవాంగ యూత్ అధ్యక్షుడు దేవాంగ యువజన విధాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊటుకూరి సుధీర్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం సహాయ కోశాధికారి పుత్సల సుబ్రమణ్యం, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడక విశ్వేశ్వర రావు జక్కుల తారక బ్రహ్మం కరుపర్తి గగన్ కారుపర్తి మల్లి చేనేత సహకార సంఘాల ప్రతినిధుల స్థానిక దేవాంగ సంఘాల నాయకులు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

# రాష్ట్రపతి, ప్రధాని మోదీలను కలిసిన అశోక్ గజపతిరాజు



**న్యూఢిల్లీ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు బాధ్యతలను స్వీకరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ గా నియమితులైన తర్వాత ఆయన తొలిసారి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా తొలుత ఆయన రాష్ట్రపతి భవన్ కు చేరుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమయ్యారు. అనంతరం పార్లమెంటుకు వెళ్లి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రామ్మోహన్ నాయుడులతో వేర్వేరుగా భేటీ అయ్యారు. పార్లమెంటు వద్ద అశోక్ గజపతిరాజుకు టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు స్వాగతం పలికారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188